## బాబు జగ్జీవన్ రామ్ జయంతి లో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం గూడూరు సెంటర్ నందు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం వెనకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు బాబు జగజీవన్ రామ్. ఆయన ఆశయాలకు అనుగుణంగా వెనకబడిన వర్గాల ఉన్నత స్థానంలో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 అని విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు... ఈ పి 4 కార్యక్రమం ద్వారా 40 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది.. అట్టడుగున ఉన్న 20 శాతం మంది విద్య, వైద్యం ఇతర మౌలిక వస్తువులకు సహకారం అందించడమే పి 4 లక్ష్యం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డీసీ చైర్మన్ పోతన స్వామి పోతన రామోజీ అన్నం హరిరామ కృష్ణ కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతోత్సవం..



**గన్నవరం,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక గన్నవరం లో యమ్.ఈ.యఫ్. గన్నవరం అధ్యక్షులు దేవరపల్లి యేసు బాబు ఆధ్వర్యంలో జాగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరావు పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్టింగ్ చేసి మిఠాయిలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నిడమర్తి నాగేశ్వరావు,పొలిమేట్ల జయరాజు, అడ్వకేట్ తిరివీధి వెంకయ్య, హైకోర్ట్ అడ్వకేట్ విజయసారధి, యమ్ ఈ యఫ్ జిల్లా నాయకుడు దేవరపల్లి విక్టర్ బాబు, బోకినాల కోటేశ్వరరావు, దేవరపల్లి జయరాజు, దానియల నాగరాజు రిటైడ్ టీచర్ దేవ సుందరం, రాచేటి మురళి, అడ్వాకేట్ రమేష్,దేవర పల్లి రాబర్ట్ జాన్సన్, కలపాల వికాస్, యమండ అభినేష్, పాగోలు ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ స్వగృహంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడక



**కిర్లంపూడి,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** జగ్జీవన్ రామ్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి వైసీపీ నాయుకులు ముద్రగడ పద్మనాభం అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో- ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజక వర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు, తూర్పు బజారు దళితవాడలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి మాజీ దేవస్థానం చైర్మన్ కర్ల వెంకట నారాయణ మండల సమైక్య అధ్యక్షురాలు కర్లకోటేశ్వరి మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు తెదేపా నాయకులు ముండ్లపాటి ప్రసాద్ మాస్టారు ముండ్లపాటి రాము జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్ బొడ్డు శ్రీధర్ కంచిపోగు రవి జిల్లేపల్లి ప్రభాకర్ నల్లపునేని పూర్ణచంద్రరావు రులు పాల్గొన్నారు

## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

**అమరావతి,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ సీఎం వపన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దయింది. రేపు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణానికి పవన్ హాజరు కావాల్సి ఉంది. హైదరాబాద్ లోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5 గంటలకు ఆయన భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామి వారి కళ్యాణానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాల్సి ఉంది. అయితే పవన్ పర్యటన రద్దు అయినట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం అందింది. తన పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది.

# భారత జాతి గర్వించే ఆదర్శ నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

● అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి జగజ్జీవన్ రామ్ ● జగజ్జీవన్ రామ్ పాలన నాకు ఆదర్శం ● మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** స్వాతంత్ర సమరయోధుడిగా, సామాజికవేత్తగా రాజకీయవేత్తగా బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొనియాడారు. బాబూ జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా రామచంద్రాపురం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్సు ప్రాంగణంలో, రామచంద్రపురం మండలం నరసాపురపు పేట,తాడిపల్లి గ్రామాలలో ఆయన విగ్రహనికి మంత్రి సుభాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో సాధారణ కుటుంబంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రామ్ భారతదేశపు మొట్టమొదటి దళిత ఉప ప్రధానమంత్రిగా పనిచేయడం ఆదర్శనీయమన్నారు. సుమారు 40 సంవత్సరాలు పాటు ఆయన పార్లమెంటు సభ్యులుగా పనిచేశారని,దీని ద్వారా ప్రజలకు ఆయనపై రాజకీయవేత్తగా ఉన్న నమ్మకం అర్థం అవుతుందన్నారు. 1940- 46 మధ్యకాలంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అనేకసార్లు జైలు జీవితం అనుభవించారన్నారు. అంటరానితనం నిర్మూలన మీద అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. 1971వ సంవత్సరంలో భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా పనిచేస్తూ క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. ఆయన మొట్టమొదటిగా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా కార్మికులకు మేలు చేసేలా తన బాధ్యతలు నిర్వహిస్తారని మంత్రి సుభాష్ తెలిపారు. 1976లో దేశంలో ఆహార సంక్షోభం తలెత్తినప్పుడు కూడా క్రియాశీలికంగా వ్యవహరించి ప్రజలకు ఆహార సంక్షోభం నుంచి విముక్తి కల్పించారన్నారు. నేటితరం రాజకీయ నాయకులు అంతా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని మంత్రి సూచించారు. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసి పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసాపురపు పేట తాడిపల్లి సర్పంచులు లక్ష్మీ,బాలసుబ్రమణ్యం, కూటమి నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరవల్లి విశ్వభారతి పాఠశాల వార్షికోత్సవ సంబరాలు..





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి విశ్వభారతిపాఠశాల వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి రామ్ బాల్ సింగ్ , గ్రామ సర్పంచ్ పిల్లా అనిత విశ్వభారతీ స్కూల్ కరస్పాండెంట్ ఎస్ డి లాల్ ప్రిన్సిపల్ ఫిరోజ్ ఖాన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసిన వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరించిన విద్యార్థులకు మెడల్స్ ప్రశంస పత్రాలు అందజేశారు. దింతో పాటు చిన్నారులకు గ్రాడ్యయేషన్ డే నిర్వహించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి రామ్ బాల్ సింగ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ఎప్పటికప్పుడు పాఠశాల ఉపాధ్యాయులను సంప్రదిస్తూ వారి యొక్క ప్రవర్తన, చదువు పట్ల తెలుసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ పిల్లా అనిత మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని పాఠశాల యజమాన్యానికి సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు చూపురలను కట్టిపడేశాయి.. ఈ కార్యక్రమంలో గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. వి ఆర్ కిషోర్ , ప్రసన్న కుమార్ పలువురు గ్రామ ప్రముఖులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల బాధిత రైతాంగానికి "ఆళ్ళ" సేవలు అభినందనీయం

● పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఆలపాటి రాజేంద్రప్రసాద్

● ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఎడ్ల ప్రదర్శన ముగింపు సభలో "ఆళ్ళ" కు ఘన సన్మానం



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గత వై.సి.పి. ప్రభుత్వ విధ్వంసక పాలనలో నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల బాధిత రైతాంగానికి రాష్ట్ర టి.డి.పి. నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల కన్వీనర్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అందించిన సేవలు అభినందనీయమని కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. నిన్న రాత్రి గుంటూరు జిల్లా, తెనాలి పట్టణంలో జరిగిన ఒంగోలు జాతి జాతీయస్థాయి ఎడ్ల బల మరియు పశుపాల ప్రదర్శన ముగింపు సమావేశంలో రాష్ట్రస్థాయిలో వివిధ సంస్థల ద్వారా సేవలందించిన రైతు నాయకులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఇదే సమావేశంలో గత వై.సి.పి. ప్రభుత్వం 2019-24 లో నీరు-చెట్టు కార్యక్రమంలో 2014-19 లో చేసిన పనులకు సంబంధించి 2036 కోట్లు పెండింగ్ లో పెట్టగా అప్పటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుగారి దశ దిశ నిర్దేశంతో జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం మంగళగిరిలో ఏర్పాటు చేసిన నీరు-చెట్టు ఫిర్యాదుల విభాగం కన్వీనరుగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు విశేషంగా కృషి చేసి నేటి వరకు 1590 కోట్లు రైతుల ఖాతాల్లో వేయించటం జరిగింది. దీనికి కృతజ్ఞతగా ముగింపు సమావేశం సభా వేదిక మీద ఎం.ఎల్.సి. ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావును రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎ.పి.లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు సమక్షంలో రైతు ప్రత్యేక శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నీరు-చెట్టు బాధిత రైతాంగంతో రాష్ట్ర టి.డి.పి. లీగల్ సెల్ సమన్వయం చేసుకుని 2021-2024 వరకు జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గత వై.సి.పి. ప్రభుత్వంపై వీరోచిత పోరాటం చేసిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు గత ప్రభుత్వంపై 9700 రిట్లు, 6600 కోర్టు ధిక్కార పిటిషన్లు వేసి ఈరోజు వరకు 1590 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేయటం అభినందనీయమన్నారు. అట్లాగే సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తూ సాగునీటి సంఘాల ప్రతినిధులందరికి "ఆళ్ళ" స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఇదే విషయమై ఈరోజు సాయంత్రం రంగన్నగూడెం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రైతుల పండగ జాతీయ స్థాయి ఎడ్ల ప్రదర్శనలో వేలాది మంది రైతుల మధ్య తనకు సన్మానం చేయటం పట్ల ఎం.ఎల్.సి. రాజేంద్రప్రసాద్ గారికి, ఆర్గనైజింగ్ కమిటీవారికి ధన్యవాదాలు తెలిపారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కి మహిళ హల్ చల్..





**చల్లపల్లి/అవనిగడ్డ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** చల్లపల్లి నారాయణ రావు నగర్లో నిర్మాణం పూర్తిచేసుకుంటున్న వాటర్ ట్యాంక్ ఎక్కి దూకేందుకు సిద్ధపడిన మహిళ ప్రాణాలను స్థానిక యువత సహకారంతో చల్లపల్లి సీఐ కే. ఈశ్వరరావు ,ఎస్ఐ సుబ్రహ్మణ్యం లు రక్షించారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలాన్ని, హై టెన్షన్ ను కలిగించింది. స్థానిక ముస్లిం యువతి వాటర్ ట్యాంక్ ఎక్కి ఏడుస్తూ నిలబడింది. ఆదమరిస్తే కిందకు పడిపోయేలా అత్యంత ప్రమాదకరంగా మహిళ నిలబడి ఉండగా స్థానికులు పెద్ద ఎత్తున గుమిగూడారు. ఆమెను కాపాడేందుకు స్థానిక యువకులు చెంబురెడ్డి మణి, తుళ్లూరు విష్ణుభరత్ లతో పాటు కొందరు ట్యాంక్ ఎక్కి మహిళను వచ్చేయాలని కోరారు. దగ్గరకొస్తె దూకేస్తానని ఏడుస్తూ ఒక్కో అడుగు ముందుకు వేస్తుండటంతో వారు అక్కడే ఆగిపోగా సమాచారం తెలుసుకున్న చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, ఎస్ఐ సుబ్రహ్మణ్యం లు హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండో ఆలోచన లేకుండా ట్యాంక్ ఎక్కారు. మహిళతో మాట్లాడుతూ ఇబ్బందులు ఉంటే తమతో చెప్పాలని కోరారు. మహిళ తండ్రి సైతం ట్యాంక్ ఎక్కి వెనక్కు వచ్చేయాలని కోరినా ఆమె రాకపోగా ఒక్కో అడుగు ముందుకువేయటంతో పాటు ట్యాంక్ అంచున కూర్చుంది దీంతో మరింత టెన్షన్ వాతావరణం నెలకొంది.పోలీసుల మార్గదర్శకత్వంలో ఈలోగా కింద పడితే రక్షించేలా కొందరు పరజాలు పట్టుకుని నిలబడగా, సన్ సైడ్ లా ట్యాంక్ స్లాబ్ భాగంలో ఉన్న సువ్వలను విష్ణు వంచి అక్కడ నిలబడ్డాడు. సీఐ ఈశ్వరరావు మహిళతో మాట్లాడుతూ ఆమె భర్త ఫోన్ నెంబర్ చెప్పాలని అడుగుతూ స్థానిక యువకుడు చెంబురెడ్డి మణి కి డైరెక్షన్ ఇవ్వటంతో ఆ యువకుడు చాకచక్యంగా చుట్టూ తిరిగివెళ్లి మహిళను గట్టిగా పట్టుకుని కిందకు పడకుండా వెనక్కు లాగాడు. ట్యాంక్ పై కూర్చుని ఇక పడిపోతుందేమో అన్న సమయంలో చల్లపల్లి సీఐ ఈశ్వరరావు సమయస్ఫూర్తిగా వ్యవహరించటంతో పెద్ద ప్రమాదమే తప్పింది. మహిళను పట్టుకుని ట్యాంక్ పై నుంచీ కిందకు తీసుకువచ్చిన సిఐ ఆమె తండ్రికి అప్పగించారు. ధైర్యంగా యువతిని రక్షించేందుకు కృషిచేసిన యువకుడు మణి ని సిఐ, ఎస్ఐ సుబ్రహ్మణ్యం లు అభినందించారు. సంఘటనా ప్రదేశానికి చేరుకోవటంనే ట్యాంక్ ఎక్కి మహిళను మాటల్లో పెట్టి ఆమెను రక్షించేందుకు కృషిచేసిన సిఐ ఈశ్వరరావుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మహిళ కుటుంబ సమస్యలు ఉండటంతో పాటు మానసికంగా కొంత ఆందోళనగా ఉన్నట్లు తెలుస్తోంది.

## శ్రీరామనవమి వేడుకకు సర్వం సిద్ధం



**పిఠాపురం, ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** పిఠాపురం పట్టణంలోని స్థానిక పుల్లయ్య కాలువ వీధి కోదండ రామాలయం నందు శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు నగర సంకీర్తన అనంతరం దివ్య కళ్యాణ మహోత్సవం అన్నదానం సాయంత్రం ఐదు గంటలకు గ్రామోత్సవం జరుగుతుందని, అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు నల్లా శ్రీను, విజయ జనార్ధనాచార్యులు తెలిపారు ఎనిమిదో తారీకు మంగళవారం రాత్రి 8 గంటలకు శ్రీ పుష్ప యాగం జరుగుతుందని దంపతులు ఈ వేడుకలో పాల్గొని తాంబూలాలు స్వీకరించి ఈ వేడుకలు జయప్రదం చేయాలని ఆలయ బాల భక్త బృందం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## జి.కొండూరులో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**జి కొండూరు,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** స్థానిక టీడీపీ మండల పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు శనివారం డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జోహార్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారని, కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, సీనియర్ నాయకులు ఉయ్యూరు నరసింహరావు,పచ్చిగోళ్ళ బాలకృష్ణ, చందా చిన్న నాగయ్య, గరికపాటి జైపాల్, దొప్పల బుజ్జి బాబు,, బూర్సు శివ, నక్కన బోయిన జగదీష్, గాలి శ్రీను, కలేకూరి రవి,నూతక్కి సునీల్, పజూరు విజయకుమార్,బేతపూడి చిన నరసయ్య, మేచారపు వెంకటరావు ,బద్రి వెంకటేశ్వరరావు ,బోడె జయరాజ్, బాదినేని సీతారామరాజు ,గురువింద పల్లి బాలరాజు, కొడాలి జోజి , చీళ్ళ రమేష్ ,నూ తక్కి విజయ్, నిమ్మకూరు రామస్వామి, బట్టు రాయప్ప,ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పార్ధ సారధి కి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆత్మీయ ఆహ్వానం





**నెల్లూరు,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి గారు ఎమ్మెల్యే ప్రశాంతి ఆత్మీయ అతిధ్యం స్వీకరించి తేనీటి విందుకు హాజరయ్యారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసనికి విచ్చేసిన మంత్రి పార్ధ సారధి కి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు పుష్పగుచ్చంతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారింట మంత్రి అల్పాహార విందు ఆరగించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మంత్రి పార్ధ సారధి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## యం పి యు పి. స్కూల్ కొత్తపల్లి, వార్షికోత్సవం



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం లోని కొత్తపల్లి గ్రామములో శుక్రవారం సాయంత్రం యం పి యు పి. స్కూల్ లో వార్షికోత్సవ కార్యక్రమం గ్రామస్థులు సహకారం తో ఘనంగా అంగరంగ వైభవం గా నిర్వహించారు. స్కూలు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె కృప తెలిపారు. ఈ కార్యక్రమానికి బాపుల పాడు ఎం ఈ ఓ శ్రీ రామ్ బాల సింగ్ మరియు బాపులపాడు క్లస్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టీ వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. పిల్లలు చదువు కుంటే భవిష్యత్తు బంగరు బాట గా మారుతుందని అన్నారు ఉపాధ్యాయులే కాకుండా పిల్లల తల్లి తండ్రులు వారి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి శ్రద్ధ తీసుకొని చదివించవలసిన భాధ్యత తల్లిదండ్రులపై వున్నదని అన్నారు. మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పిల్లలతో పాటు పిల్లలు తల్లిదండ్రులు గ్రామస్తులు ఊరు పెద్దలు అందరూ కూడా కార్యక్రమంలో పాల్గొని కొత్తపల్లి ఎంపీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసినట్లుగా స్కూల్ టీచర్ రమేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రామ్ బాల సింగ్ పాల్గొన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీరామనవమి సందర్భంగా శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 5 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ వాణి నృత్యనికేతన్ నాట్య గురువులు బాలాత్రిపురసుందరి శిష్య బృందం చే "భజ రామం" శ్రీ రామచంద్రమూర్తి పై వివిధ వాగేయకారులు రచించిన రామ కీర్తనలను సమర్పించారు. రామాయణ శబ్దం,తక్కువేమి మనకు నగుమోము,మా రామచంద్రునికి,శ్రీ రామ జయ రామ,కోదండ రాముడవై, కొలువైఉన్నడే అంశాలకు సంయుక్త, శశికళ,దీక్షితులు, నేత్ర, ప్రియా హాసిని,అంబికా, చరణ్,అనన్య, సంజన,ఇషితా, ఐశ్వర్య,మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం బాల త్రిపురసుందరి,గాత్రం శాస్త్రి,మ్రిదంగం రాజగోపాలాచారి,వయోలిన్ శ్రీ శివ కృష్ణ స్వరూప్,లవేణువు మురళి,ఎఫెక్ట్స్ జయకుమారాచార్య లు సహకరించారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి.





**జవహర్ నగర్, ఏప్రిల్, 05:(వార్తా ప్రభ)**కుల రహిత సమాజం కోసంపాటుపడిన బడుగు, బలహీన వర్గాల నేత, భారత దేశ మాజీ ఉప ప్రధాని దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా నేత డా,, బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా జవహర్ నగర్ పలువురు బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో** బాలజీనాగర్ లోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, ప్రధాన కార్యదర్శి మొగిలి పాక పరశురాం, తూటి శ్రీనివాస్ ల ఆధ్యర్యంలో బారతదేశ మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జివన్ రాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ కమిషనర్ వసంత, మేనేజర్ నాగేష్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు కొండల ముదిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సబ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, జవహర్ నగర్ అన్ని రాజకీయపార్టీల నాయకులు, అధికారులు, కుల, ప్రజా సంఘాల నాయకులు,. ముస్లిం మైనారిటీ నాయకులు, పత్రికా సోదరులు, పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు, కులమతాలకు అతీతంగా ఎంతో ఘనంగా నిర్వహించారు.

**అంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటి హాల్లో..** బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటి హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి సదానంద్, కొంపల్లి వెంకట నర్సయ్య, అధ్యక్షుడు న్యాలపల్లి నరేందర్, ప్రధాన కార్యదర్శి బొట్ల అరుణ్ కుమార్, ఎర్ర రాము, గడిపే సునీల్, గోపాల్, గోపి రాజేష్, మహంకాళి భిక్షు, గంధమాల లక్ష్మి, పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయం లో...**జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు కమీషనర్ ఎన్.వసంత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఈ మాధవ చారి, మేనేజర్ నగేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్స్, జూనియర్ అకౌంటెంట్ లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నాగారం మున్సిపల్ పరిధిలోని ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొని ఘన నివాళు లు అర్పించిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కీసర, నాగారం, ఏప్రిల్, 05:(వార్తా ప్రభ)**

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఘన నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో జేమ్స్, ప్రేమ్ కుమార్, డి.రవీందర్, విజయ్ భాస్కర్, సిద్దయ్య, దేవయ్య, నర్సింలు, యాదగిరి, సత్యనారాయణ మరియు దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**నిజాంపేట్ ఏప్రిల్ 5 వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 60 వేల సీఎం సహాయనిధి నుండి (సీఎంఆర్ఎఫ్) ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మంజూరు చేయించారు. బాచుపల్లి వాసులు కసి బాల రాజు కి 60 వేలు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు కొమరమ్మా యాదవ్ శనిగలకు 60 వేలు, రమేశ్వరపు వెంకట సూర్య కుమారి కి 60 వేలు టేకుముడి శాంతి ప్రియ కి 60 వేలు 125 డివిజన్ వాసులు సంభోజు మురళి చారి కి 60 వేలు రాముని విజయ కి 40 వేలు నర్సింహా రెడ్డి కి 47 వేల ఐదు వందలు 126 డివిజన్ వాసులు దుక్కిపాటి కరుణాకర్ రావు కి 60 వేలు 127 డివిజన్ వాసులు నమ మంజుల కి 23 వేల ఐదు వందలు సూరారం మొహమ్మద్ నూర్దన్ కి 14 వేలు పట్ల రాజి రెడ్డి కి 60 వేలు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

## ముఖ్య అతిథిగా హాజరైన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి ఏప్రిల్5(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ షాలోతో కలసి సన్మానం చేసి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి,కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కరరావు, గొట్టుముక్కుల పాండురంగారావు, గొట్టుముక్కుల దేశాలు,ఆర్ కార్తీక్ రావు,కురుమూర్తి స్వామి,మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ,సుధాకర్,జి ప్రసాద్,వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్,భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు,మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, నాయకులకు కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళ సోదరీమణులకు నా మిత్రులకు పత్రిక సోదరులకు నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్.

## కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి ఏప్రిల్ 5(వార్తాప్రభ)** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని వారి కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ,



కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పని చేసిన గొప్ప మానవతావాది జగ్జీవన్ రాం

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్..



**కూకట్ పల్లి, ఎప్రిల్ 5(వార్తాప్రభ):**బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన దళిత నాయకులు ఏ.సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమనికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవరావులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఆశయాలను కొనసాగిద్దాం అని నినాదం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జగ్జీవన్ రాం బీహార్ రాష్ట్రంలో జన్మించి చిన్ననాటి నుండే కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతవాది అన్నారు. బలహీన వర్గాల ఆర్థిక వెనకబాటుపై అధ్యయనం చేసి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అతిపిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా మరియు వివిధ మంత్రిత్వ శాఖలలో సుదీర్ఘకాలం పని చేసి దేశానికి సేవలందించి న నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. అలాగె రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కూడా ఉన్నారు అన్నారు. ఇలాంటి మహానాయకుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, నరసింహచారి, మనుభూషన్, రాజు, ఆంజనేయులు, జ్యోతి, వెంకటస్వామి రెడ్డి, చాంద్ పాషా,రాయల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## కుల రహిత సమాజం కోసం కృషిచేసిన ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్.

### కాంగ్రెస్ నేత ఎం. యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 5(వార్తాప్రభ):**మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడవాల్సిన అవసరం ఉందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈనేపథ్యంలోనే ఎస్సి వర్గీకరణను చేపట్టిందని అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సి అభివృధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు విచేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజీవ్ యువకిరణం పథకంలో ఎస్సి ఎస్టి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందీగా బాల నర్సింహా, నల్లాల రమేష్,కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్,గజానంద్ శేఖర్, జల్లా శివ, మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి సిద్దార్థ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సంబురాలు.

### 9 మంది విద్యార్థులకు 25 వేల నగదు బహుమతి.

**జవహర్ నగర్, ఏప్రిల్,05:(వార్తా ప్రభ)** సాయి సిద్దార్థ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం దమ్మాయిగూడలోని సాయి సిద్దార్థ నగర్ లోని సాయి సిద్దార్థ హైస్కూల్ లో యూకేజి నుండి అయిదవ తరగతి విద్యార్థులకు





గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పిల్లల చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజి కౌన్సిలర్ ముప్పా శ్రీలత రామారావు పాల్గొని పాఠశాల యాజమాన్యం ప్రకటించిన గత సంవత్సరం పదవ తరగతి లో 10గ్రేడ్ సాధించిన కీర్తన, బిందు, సహస్ర, బోధిని, ప్రేమ్ చరణ్, సాయి హేమంత్, దీక్షిత, సంయుక్త, గీతిక, జాగృతి, 9 మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా 25 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సత్య మాట్లాడుతూ చిన్న తనంలోనే పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలని, నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేశారు. ఈ రోజు మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. బిజి జీవితంలో తల్లి తండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సుచించారు. చిన్న తనం నుంచే పిల్లలకు చదువుతూ పాటు క్రీడలు, మరియు వారికీ ఆసక్తి ఉన్నా రంగాలలో వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలను సాధిస్తామని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో రెండవ తారీకు జరిగినటువంటి బీసీల ఉద్యమ పోరు గర్జన విజయవంతం చేసుకుని హైదరాబాద్ కి తిరిగి వచ్చిన మా అందరికీ స్వాగతం చెప్పేందుకు రైల్వే స్టేషన్ కు వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రటరీ మహిళ కాంగ్రెస్ అనంతలక్ష్మికి హృదయపూర్వక కృతజ్ఞతలు

**జవహర్ నగర్, ఏప్రిల్, 05:(వార్తా ప్రభ)**

# ఎడిటోరియల్

## ట్రంప్ భారీ సుంకాలకు మోడీ రియాక్షన్ అదేనా ?

ప్రపంచ పెద్దన్న హోదాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సుంకాలను భారీగా పెంచేశారు. అన్ని దేశాలకు తలా ఇంత అని వడ్డించారు. తనకు అత్యంత సన్నిహిత మిత్రుడు నరేంద్ర మోడీ అని అంటూనే భారత్ కి కూడా 27 శాతం వాణిజ్య సుంకాలు పెంచారు. నిజానికి మొదట 26 శాతం అని చెప్పినా దాన్ని మరో శాతం సవరించి మరీ ట్రంప్ మోడీ మీద ప్రేమను అలా చాటుకున్నారన్న మాట.ఇదే ట్రంప్ మెక్సికో కెనడాలకు మాత్రం చెరి 25 శాతం, అలాగే జపాన్ మలేసియాలకు 24 శాతం విధించారు. మోడీ తన ప్రియమైన స్నేహితుడు అని చెబుతూ ఈ దేశాల కంటే ఎక్కువ సుంకాలు ఎందుకు విధించారో ట్రంప్ కే తెలియాలి. ఆయనకు మంచి నేస్తమైన మోడీకే తెలియాలి అని అంటున్నారు. ఇక చూస్తే కనుక అమెరికాను మంచి మిత్ర దేశంగా భారత్ భావిస్తోంది. అలాగే మోడీ ట్రంప్ ల మధ్య స్నేహ బంధం గురించి అందరికీ తెలిసిందే.అయినా సరే ఏ మాత్రం తగ్గింపు లేకుండా భారీ వడ్డనే చేశారు అని అంటున్నారు. ఈ అధిక సుంకాల వల్ల బంగారం ఆభరణాలు, పాల ఉత్పత్తులు, బియ్యం వంటి భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతులు అయ్యే వాటి మీద పెను భారం పడుతుంది!ట్రంప్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం వల్ల 37 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు ఉన్న భారత దేశం ఇపుడు పెద్ద ఎత్తున వాటిని కోల్పోయే అవకాశాలు ఉన్నాయని ఆర్ధిక నిపుణులు చెబుతున్నారు. ఇలా ట్రంప్ వాణిజ్య సుంకాలు పెంచడం మీద అమెరికాకు అత్యంత సన్నిహితమైన దేశమని చెబుతున్న ఇటాలియన్ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ కూడా తీవ్రంగా విమర్శించారు ట్రంప్ అనుసరించిన వైఖరి వల్ల ఆ దేశానికి ఎలాంటి ప్రయోజనాలు చేకూరవని కూడా ఆయన ఘాటుగా చెప్పారు.అలాగే ఆస్ట్రేలియా ప్రధానమంత్రితో పాటు అనేక ప్రపంచ దేశాల నేతలు ట్రంప్ ది తప్పు అని గట్టిగా అనగలిగారు భారత్ మాత్రం ఎందుకో పెద్దగా రియాక్షన్ ఇవ్వలేదని అంటున్నారు. భారతీయ వ్యవసాయ ఉత్పత్తుల మీద ఈ అధిక సుంకాల భారం పడుతుందని చర్చ ఉంది. అలాగే అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారత్ లో దిగుమతి చేసుకోవడానికి కూడా అనుమతించాలని ట్రంప్ ప్రభుత్వం కోరుతోంది అని వార్తలు వస్తున్నాయి.అదే కనుక జరిగితే రెండిందాలా చెడ్డ అయినట్లుగా ఉంటుందని అంటున్నారు. అమెరికా మిత్ర దేశం అని చెప్పుకోవడానికే తప్ప ట్రంప్ నిజంగా చేసింది ఏమిటి అన్న చర్చ ఉంది. మన వైపు దిగుమతి సుంకాలు తగ్గించమని చెబుతూ అవతల వైపు ఎగుమతి సుంకాలు పెంచుతూ తాను రెండు విధాలుగా బలపడేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా అంతా అంటున్నారు.ఈ రకమైన చర్యల వల్ల భారత్ లోని కీలకమైన ఆటో మొబైల్ ఇండస్ట్రీ రంగం కూడా దెబ్బ తింటుంది అని అంటున్నారు. ఆ రంగంలో దిగుమతి సుంకాలను మోడీ సర్కార్ కొత్త బడ్జెట్ లో ఇప్పటికే 50 శాతం దాకా తగ్గించినట్లుగా చెబుతున్నారు ఇలా కీలక రంగాలతో పాటు అమెరికా వ్యవసాయ దిగుమతులపైన సుంకాలు తగ్గించడం ద్వారా ఎవరు ఎవరికి నిజమైన మిత్రుడు అన్నది లోకానికి చెబుతున్నారు అన్న చర్చ వస్తోంది.అమెరికా అధిక వాణిజ్య సుంకాల మీద భారత్ గట్టిగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అలాగే భారత్ అమెరికా కోసమో మరో దేశం కోసమో తన దిగుమతి సుంకాలను తగ్గించుకోవాలసిన అవసరం లేదని అంటున్నారు. ఏ బంధమైన నిలిచి గెలిచేది ఆర్ధిక బంధాలలోనే. అంతా తమ మాటే చెల్లాలని చూస్తున్న అమెరికా పెద్దన్నకు భారత్ బలమైన జవాబు చెబుతుందా లేక సర్దుకుని పోతుందా అన్న దాని మీదనే భారత్ వాణిజ్య రంగం ఆధారపడి ఉందని అంటున్నారు. ఏది ఏమైనా ట్రంప్ అధిక సుంకాల మీద మోడీ మౌనమే జవాబా అన్నది కూడా విపక్షాల నుంచి ప్రశ్నలు గా వినవస్తోంది.

# సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

## వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. డా.జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకుని డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డితో కలిసి ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. బీహార్ లో వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ఆయన బాబూజీగా ప్రసిద్ధులయ్యారని మల్లాది విష్ణు అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్ రామ్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. అస్పృస్యత నివారణ, దళిత జనోద్ధరణ ఉద్యమాలతో ప్రజారంగంలోకి ప్రవేశించారన్నారు. 52 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో తరతమ భేదాలు లేకుండా అందరికీ విశేషంగా సేవలందించిన అజాతశత్రువు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. పాఠశాల వయసులోనే రెండు కుండల విధానాన్ని వ్యతిరేకించారని, రిజర్వేషన్‌లో వచ్చే స్కాలర్‌షిప్ కాదని మెరిట్ స్కాలర్ షిప్ పొందిన మేధావి అని కీర్తించారు. దేశ ఉప ప్రధానిగా, నాలుగు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా సేవలు అందించి, కార్మిక, వ్యవసాయ, రక్షణ, రైల్వే, కమ్యూనికేషన్స్ సహా పలు మంత్రిత్వ శాఖలలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచనలో తనదైన విలక్షణ పాత్ర పోషించారన్నారు. జగ్జీవన్ రామ్ నడిచిన బాట, అనుసరించిన విధానాలు, చూపిన సంస్కరణ మార్గాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే.. ఆయనకి మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని మల్లాది విష్ణు పేర్కొన్నారు.



**ప్రతిపక్షం లేకుండా చేయాలని ప్రభుత్వ కుట్ర** కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపు చర్యలు అధికమయ్యాయని మల్లాది విష్ణు అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డిపై బనాయించిన అక్రమ కేసులే ఇందుకు నిదర్శనమన్నారు. ఏపీలో ప్రతిపక్షం అనేది ఉండకూడదనే ఏకైక అజెండాతో ఈ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల హామీలపై ప్రజల దృష్టి మరల్చేందుకు కూటమి సర్కార్ ఈ విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చివరికి ప్రభుత్వ ఉన్నతాధికారులను సైతం కూటమి నేతలు ఖాతరు చేయటం లేదని.. కలెక్టర్ వీపు బద్దలు కొడతామని శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో టీడీపీ మండలాధ్యక్షుడు మాట్లాడటం ఈ ప్రభుత్వ నిరంకుశ పోకడలకు అద్దం పడుతోందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ అధికారులపై దాడులు, బెదిరింపులు నిత్యకృత్యమయ్యాయని చెప్పారు. ఇకనైనా ఇటువంటి పోకడలను ప్రభుత్వం విడనాడాలని.. లేనిపక్షంలో ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ అని.. ఆయన వేసిన బాటలు బావితరాలకు మార్గదర్శకమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, కుక్కల అనిత రమేష్, నాయకులు యరగొర్ల శ్రీరాములు, అలంపూర్ విజయ్, కాళ్ల ఆదినారాయణ, శ్యామ్, తోపుల వరలక్ష్మి, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# సంగం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం







**సంగం, ఏప్రిల్ 05 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం జాతీయ రహదారిపై కూడలి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరు నుండి ఆత్మకూరు వైపు వెళ్తున్న సిమెంట్ లారీ సంగం ఊర్లో నుండి కలిగిరి వైపు వెళ్తూ కూడలి వద్ద రోడ్డు దాటుతున్న ఆర్టీసీ బస్సును అతివేగంతో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సులో ఉన్న సుమారు పదిమందికి పైగా ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జాతీయ రహదారిపై వాహనాలు అతివేగంగా నడపరాదని ఎస్ఐ రాజేష్ సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు






**సంగం, ఏప్రిల్ 05 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండల కేంద్రంలోని స్థానిక ఆంజనేయస్వామి గుడి ప్రాంతంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపాస్) నాయకులు చలివేంద్రం ప్రారంభించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ గోపాల చార్యులు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి... ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. విద్యార్థులకు పాఠాలు బోధించడం లోనే కాకుండా సామాజిక కార్యక్రమాలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ముందుంటుందని అన్నారు. ఆపాస్ సంగం శాఖ నాయకులు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపాస్ నాయకులు సురేంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం

## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొనున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ మార్చి 5: (వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 6వ తేదీ జరుగునున్న కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం లో విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై . సుజనా చౌదరి పాల్గొంటారని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి) చెప్పారు. శనివారం రామాలయం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూఈ ఆదివారం ఉదయం 11:30 గంటలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి విచ్చేస్తారని, ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుతామని వివరించారు. దాదాపు 101 సంవత్సరాల క్రితం కొత్తపేటలో ఈ రామాలయం నిర్మాణం జరిగిందని, అలాగే భద్రాచలం రాముడి తరహాలోనే విగ్రహ రూపకల్పన జరిగిందని చెప్పారు. 6వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ నగరాల సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని వారు వివరించారు. సమావేశంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శీరం వెంకటరావు, సభ్యులు మజ్జి శ్రీనివాసరావు , తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఎనలేని సేవలు అందించిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):**భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఎనలేని సేవలు అందించారని తెలిపారు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆయన నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.మహానేత, పోరాటయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గమ 118వ జయంతిని ఇబ్రహీంపట్నంలో శనివారం ఘనంగా నిర్వహించారు.శక్తి నగర్ లో భీమరాజు గట్టు వద్ద గల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారన్నారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు.స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నారన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి కృషి చేశారని, దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారన్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. మనమంతా ఆ మహానుభావుని అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ కు జనసేన నాయకుల ఘన నివాళి



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):**భారత మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్గజ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఆ పార్టీ అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ జగ్గజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి ఆయన జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఇప్పటికైనా ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలని అక్కల గాంధీ ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేశారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ఆయన జ్ఞాపకార్థం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ఆయన జయంతి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించడం మాకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన ఆశలను కొనసాగించే విధంగా ప్రతి ఒక్కరు వంతు బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, పార్టీ నాయకులు రాగాల నాని,కృష్ణారావు,అనిత, రాజు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సంక్షేమం కోసం పాటు పడ్డ బాబు జగజ్జీవన్ రామ్

### మాజీ మంత్రి జోగి రమేష్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి)** :స్వతంత్ర సమరయోధులు, భారతదేశపు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం శక్తి నగర్ లోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల,కొండపల్లి మున్సిపలిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ,రెడ్డిగూడెంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు,.

**రెడ్డిగూడెం ఏప్రిల్ 05 (వార్తాప్రభ)**::రెడ్డిగూడెం మండల వైస్ ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ మొదటి ఉప ప్రధాని డాక్టర్







బాబూజగజ్జీవన్ రాం 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలు అభ్యున్నతికి బాబూజగజ్జీవన్ రాం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా తన పరిపాలనలో ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చాట్ల రాబర్ట్. జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి. మైలవరం నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గుడిసె ప్రభాకర్ రెడ్డి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ అలవాల శ్రీనివాస్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడమర్ల శ్రీనివాసరెడ్డి సీనియర్ నాయకులు చాట్ల ఆదియ్య యువజన నాయకులు గుంటక కులదీప్ రెడ్డి వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థినులతో ముచ్చటించిన సీఎం



**నందిగామ/ ముప్పాళ్ళ ఏప్రిల్ 5 (వార్త ప్రభ ):-** నియోజకవర్గం పరిధిలోని చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వచ్చిన చంద్రబాబు గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల,భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు.కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

## సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై రాజేష్





**సంగం, ఏప్రిల్ 05 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం లో శ్రీ కామాక్షితాయి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండటంతో ఆలయం పరిసర ప్రాంతాలను ఎస్సై రాజేష్, పంచాయతీ కార్యదర్శి నరసయ్యసందర్శించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయం సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చించారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న దుకాణదారులకు పలు సూచనలు చేశారు. ఆలయం వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. బ్రహ్మోత్సవాల సమయం లో సాయంత్రం నుండి రాత్రి 11 వరకు హెవీ వెహికల్స్ కు అనుమతి లేదనీ స్పష్టం చేశారు. దుకాణదారులు తమ దుకాణాలను ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు పైకి దుకాణాలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు, దుకాణదారులు బ్రహ్మోత్సవాలకు సహకరించాలని కోరారు.

## రేపు కొండపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 5(వార్తా ప్రభా ప్రతినిధి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొండపల్లి పట్టణంలోని డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 7న మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ మామిడి సీతారామారావు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మామిడి రత్నమోహనరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని కొండపల్లి పురపాలక కమిషనర్ బి.రమ్యకీర్తన, ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ.చంద్రశేఖర్ ప్రారంభిస్తారని చెప్పారు. బ్లడ్ షుగర్, సీరంక్రియాటినిన్, బోన్ డెన్సిటోమెట్రీ (ఎముకల్లో సాంద్రత), కార్డియాలజిస్టు పరీక్ష, ఈసీజీ, ఎకో పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. శిబిరంలో ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం.నవీన్ కుమార్, ప్రసూతి, స్త్రీల వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.మైత్రి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శ్రావ్య శ్రీకంఠం, డాక్టర్ కె.పల్లవి వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని కొండపల్లి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన దళిత సంఘాల నాయకులు, కూటమినేతలు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, దళిత సంఘాల నాయకులు ఎన్డీఏ కూటమినేతలు కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాకార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతి అభివృద్ధికి కృషి చేశారని , ఉప ప్రధానిగా దేశానికి సేవలందించారని కొనియాడారు. సమాజ మార్పు కోసం, కుల రహిత సమాజ నిర్మాణం కోసం పరితపించిన గొప్ప మహనీయుడు అన్నారు. రెల్లీ సంఘం నాయకులుభూపతి నంద మాట్లాడుతూ భారతజాతి యావత్తు గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అట్టడుగు వర్గాల కోసం, సమాజంలోని అసమానతల నిర్మూలనకు ఎనలేని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలోరామ్ పిళ్ళ శ్రీనివాసరావు (మాస్టారు), బొబ్బిలి లీలా కుమార్, పల్లె పోగు ప్రసాద్, జెట్టి రామారావు, దాసరి బుజ్జి, వెంపలి గౌరీ శంకర్, కొప్పుల గంగాధర్, శివాజీ ముదిరాజ్, దాడి మురళీకృష్ణ, ఉరువిటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి వేడుకలు



**కంకిపాడు ఏప్రిల్ 5 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని పలు గ్రామాలలో బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండల కేంద్రమైన కంకిపాడులో తాహసిల్దార్ కార్యాలయం రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రతినిధులు కాకుమాను రమేష్, రోహిణి, శ్యామ్, పులి శ్రీను, రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గొడవర్రు గ్రామంలోని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోరాట హక్కుల సమితి వ్యవస్థాపకులు ఇంటూరి ఏలియా, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు పోరాటాన్ని నీటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పి ఆర్ టి యు టీచర్ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను కంకిపాడులో నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఉప్పలూరు గ్రామంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అనే ధనయ్య జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం మంతెన గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్న బాబు జగజీవన్ రావు విగ్రహానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండవీటి శివయ్య, కూటమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి



**విస్సన్నపేట ఏప్రిల్ 05 (వార్తాప్రభ):**స్థానిక మండల ప్రజా పరిషత్ రెవెన్యూ కార్యాలయాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. షెడ్యూల్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త మహోన్నతుడు ఆయనని చెప్పారు. జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వ తొలి మంత్రివర్గంలో అతి పిన్న వయసులో 1970 నుండి 74 వరకు రక్షణ మంత్రి గా తర్వాత 19 77 నుండి 79 వరకు ఉప ప్రధానమంత్రిగా ఆయన సేవలు అందించారని 1986 సంవత్సరం ఆయన దైవ ఐక్యం చెందే వరకు పార్లమెంటులో పని చేశారని పేదల అభివృద్ధి కొరకు అవి విశ్రాంతంగా కృషిచేసి దళిత ఐకాన్ హోదాకు ఎదిగానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘన నివాళులు అర్పించిన బహుజన దళిత ఐక్యవేదిక



**విస్సన్నపేట ఏప్రిల్ 05 (వార్తాప్రభ)**స్థానిక మండలంలో బాబు జగజీవన్ రావ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలదండలు వేయడం జరిగింది. దళిత బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నివాళు లర్పించారు. గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వర దంపతులు బి జె ఆర్ యూత్ అధ్యక్షులు చందు ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పుట్లూరు :ఏప్రిల్ 05 (వార్తాప్రభ):**అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు శనివారం డిమాండ్ చేశారు. పుట్లూరు మండల పరిధిలోని అరకట వేముల, కొండాపురం, కడవకల్లు గ్రామాలలో రైతు సంఘం నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన ఎన్డీఏ కూటమి నేతలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి) :** హెచ్ బీ కాలనీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం అప్నా బజార్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జనసేన 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, టీడీపీ 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ ఎన్డీఏ కూటమినేతలు పాల్గొని కేక్ కట్ చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి అనూష మాట్లాడుతూ, “డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితమంతా అణగారిన వర్గాల అభ్యుదయానికి అంకితమై ఉండింది. ఆయన శ్రామికులు, దళితులు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి,” అని పేర్కొన్నారు. “సామాజిక న్యాయం ప్రజల హక్కు. అలాంటి సమాజ నిర్మాణానికి బాబుజీ చూపిన దారి యువతకు మార్గదర్శకంగా నిలవాలి. ఆయన ఆశయాలే జనసేన పార్టీ లక్ష్యాలుగా కొనసాగుతున్నాయి,” అని అనూష తెలిపారు. బాబుజీ ఆశయాలను యువతలోకి తీసుకెళ్లేందుకు ఈ తరహా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ బీ కాలనీ షెడ్యూల్డ్ కులముల సంక్షేమ సంఘం అధ్యక్షులు జెట్టి రామారావు, సెక్రెటరీ దాసరి బుజ్జి హెచ్ బి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు భాస్కర రావు, రవికుమార్, శశాంక్ బాబు, జయరాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో......

# శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ నూతన ఉత్సవ మూర్తుల సంప్రోక్షణ





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ని శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శనివారం సీతారామకళ్యాణోత్సవలు నూతన ఉత్సవమూర్తులను దేవాలయానికి రావడం వలన రెండవ రోజున సీతారామ లక్ష్మణ దాసాంజనేయ స్వామివారి విగ్రహాలకి సంప్రోక్ష కార్యక్రమాలన్నీ శాస్త్రోక్తంగా జరిగాయని ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి సహాయ అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ తెలిపారు. శనివారము మిల్క ప్రాజెక్ట్ ఎదురుగా భీమన వారి పేట వద్ద వేంచేసి ఉన్న ఆలయంలో సీతారామ దాసాంజనేయ స్వామివారి ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు రెండవరోజు స్వామి వారి నూతన ఉత్సవ మూర్తులకు పుణ్యాహవాచన పంచగవ్యప్రాసన అఖండ దీపారాధన కంకణ ధారణ పూజా కార్యక్రమం, పంచామృత అభిషేకాలు జలాధివాసం పుష్పాదివాసం ధన్యాదివాసం సంప్రోక్ష హోమములు పూర్ణాహుతి నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమం ఉత్సవ విగ్రహ మూర్తులు ఉభయ దాతలు గాదే సురేందర్ రెడ్డి,, ధర్మపత్ని మంజుల, వారిచే పూజా కార్యక్రమాలు నిర్వహించబడింది అని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీకి ప్రాణం, బలం కార్యకర్తలే

- ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా నుండి రూ 5 లక్షలు మంజూరు
- జంపన వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులకు భీమా చెక్ ను అందజేసిన ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఏప్రిల్ 05 (వార్తాప్రభ):**బాపులపాడు మండలం, ఏ.సీతారామపురం గ్రామ వాస్తవ్యులైన టీడీపీ కార్యకర్త జంపన వెంకటేశ్వరరావు (69 సం.ఎలు) ఇటీవల బాపులపాడు గ్రామం లో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా ఆయనకు తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా నుండి రూ 5 లక్షలు మంజూరు చేయడం జరిగింది. టిడిపి సభ్యత్వం కలిగి ఉన్న జంపన వెంకటేశ్వరరావు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా ఆయనకు ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందని స్థానిక నాయకులు గ్రహించి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తెలియజేశారు. ప్రమాద బీమా పొందేందుకు కావలసిన పత్రాలను గురించి కుటుంబ సభ్యులకు వివరించి వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేవరకు కృషి చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్థానిక నాయకులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ప్రమాద బీమా నుండి మంజూరైన రూ 5 లక్షల చెక్కును జంపన వెంకటేశ్వరరావు సతీమణి జంపన వెంకటేశ్వరమ్మ, కుమారుడు జంపన హరికృష్ణ చేతులకు యార్లగడ్డ అందజేశారు. మరణానంతరం కూడా కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసాను కల్పించడం పట్ల జంపన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ను కల్పించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పట్టా సురేష్, ఏ సీతారాంపురం గ్రామ టిడిపి అధ్యక్షులు నక్కా ప్రసాద్, బాపులపాడు టౌన్ టిడిపి అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు గార్లపాటి రాజేశ్వరరావు, మొవ్వ వేణుగోపాల్, గండేపూడి నితీష్, కొండపల్లి వెంకటేశ్వరరావు, ఆర్నెపల్లి సూరిబాబు, లింగం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గ రామలింగేశ్వర స్వామిని తాకిన సూర్యకిరణాలు

**తాడిపత్రి: :ఏప్రిల్ 05 (వార్తాప్రభ** అనంతపురం జిల్లాలో దక్షిణ కాశీగా పిలవబడుతూ తాడిపత్రిలోని పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రంలో శనివారం సూర్యకిరణాలు స్వామిని తాకాయి. చైత్రమాసం, భాద్రపద మాసంలో సూర్యాస్తమయం సమయంలో ప్రతి ఏడాది సూర్య కిరణాలు తాకడం విశేషమని అర్చకులు రవిస్వామి తెలిపారు. మిగతా మాసాలలో సూర్య కిరణాలు తాకవని చెప్పారు. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి మార్చి 5 వార్తా ప్రభ ప్రతినిధి**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కనిగిరి నియోజకవర్గానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ “శ్రీరామచంద్రుడి జీవితం సంపూర్ణ ధర్మమార్గమే. ఆయన ప్రతి అడుగూ ప్రజాహితం, జాతిహితం, ధర్మహితం కోసం సాగింది. ఆయన చూపిన ఆదర్శాలే రామరాజ్యం అనే మహామూల్యాన్ని అందించాయి. వసంత ఋతువులోని చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో జన్మించిన శ్రీరాముడు మన దేశానికి ధర్మసంప్రదాయాల చిరస్మరణీయ చిహ్నంగా నిలిచారు, అని పేర్కొన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు అక్కడి ప్రజలకు శ్రీ సీతారాముల దీవెనలు కలగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని దారపనేని ఆకాంక్షించారు.

# బాబు జగజ్జీవన్ రావుకు ఘన నివాళి

## ముఖ్య అతిథి గా డిప్యూటీ సూపర్డెంట్ భానుమూర్తి



**మచిలిపట్నం ఏప్రిల్ 05 (వార్తాప్రభ):**సమాజంలో సమతా వాదానికి పునాది వేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని, వారిని స్ఫూర్తిగా మంచి సమాజం నిర్మాణానికి మార్గదర్శమని మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ భానుమూర్తి అన్నారు. శనివారం గూడూరులో బాబు జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని చందా గ్రామంలో జన్మించారన్నారు. మన దేశ చరిత్రలో అందరూ సమానంగా ఉండాలి అని స్వాతంత్ర పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి స్వాతంత్ర్యం సిద్ధించడానికి ప్రముఖ వ్యక్తులలో ఆయన ఒకరిని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పాలి

- ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న
- ఆక్సఫర్డ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):**పిల్లలకు చదువుతోపాటు క్రమశిక్షణ,సంస్కారం నేర్పించాలని తద్వారా భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్. స్థానిక గుంటూరు ఆక్సఫర్డ్ పాఠశాలలో యూకేజీ నుండి 1 వ తరగతి వెళ్లే విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న మరియు ఎంఈఓ పుష్పలత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు భవిష్యత్తులో వ్యక్తిత్వం విలువలు కలిగిన గొప్ప స్థాయిలో ఉండేందుకు పిల్లలను స్కూల్ స్థాయిలోనే తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ యలమందరావు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఆగిరిపల్లి, ఏప్రిల్, 05 (వార్త పభ )**దళితుల అభ్యుదయ వాది, అణగారిని వర్గాల ఆశాజ్యోతి, కుల నిర్మూలన కృషివలుడు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు తొలి దళిత జాతి భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118వలిజయంతిలివేడుక పురస్కరించుకొని ఆగిరిపల్లి బస్టాండ్ వద్ద డా.ఎ బాబు జగజ్జీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబు ప్రారంభించి ఘన నివాళి అర్పించారు.

# రాష్ట్ర ప్రభుత్వం బి. సి.లకు ఇచ్చిన 42% రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా పోరాడుదాం

**యాదవ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించుకుందాం ....**
**యాదవ విద్యార్థులకు సహాయ పడుదాం**
**యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్**



**భూత్పూర్, ఏప్రిల్ 05 (వార్తాప్రభ):** స్థానిక కెఎంఆర్ ఫంక్షన్ హాల్లో దేవరకద్ర నియోజకవర్గస్థాయి శిక్షణ తరగతులు,యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ యాదవ విద్యావంతుల వేదిక ప్రధాన డిమాండ్ అయిన జనగణలో కులగుణనను తన ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ఎన్నికల హామీల ఇచ్చిన ప్రకారంగా అధికారంలోకి వచ్చిన వెంటనే జనగణన చేపట్టి తదిఅనుగుణంగా 42 % రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపినారు అదేవిధంగా దీనిని చిత్తశుద్ధితో పార్లమెంటులో ఆమోదింపజేసి రాజ్యాంగ పరిరక్షణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జనాభా దామాషా పద్ధతిన యాదవులకు రావలసిన వాటా సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో యాదవుల వాటా కొరకై ఉద్యమిస్తామని దీనికోసం యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్నదని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ఇప్పటికే యాదవ విద్యావంతుల అవగాహన తరగతులు నిర్వహించి ఈరోజు మొట్టమొదటిసారిగా దేవరకద్ర నియోజకవర్గ సాయి సమావేశాన్ని భూత్పూర్ పట్టణంలో నిర్వహించినందుకు దేవరకథ నియోజకవర్గ కమిటీని ఈ సందర్భంగా అభినందించినారు. భారత రాజ్యాంగం 103వ సవరణ ద్వారా చేసిన అగ్రకుల రిజర్వేషన్లు అతిపెద్ద తప్పిదమని దీనివల్ల బలహీన వర్గాలకు చాలా నష్టం జరిగిందని చెప్పారు. సమాజంలో అణగారిన వర్గాలకు బలహీన వర్గాలకు పీడిత వర్గాలకు మాత్రమే సంఘాలు ఉండాలని అట్లాంటిది పాలక పక్షంలో ఉన్నటువంటి వ్యక్తులు కూడా సంఘాలను పెట్టుకొనివాళ్లకుఅనుకూల మైనటువంటి చట్టాలను రూపకల్పన చేసుకుంటున్నారని విమర్శించారు జనాభాలో పది నుంచి 15% ఉన్న అగ్రకులాలు ఈడబ్ల్యూఎస్ పేరు మీద 10% రిజర్వేషన్లు తీసుకోవడం శోచనీయం అని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్టుగా సమాజంలో సామాజిక న్యాయం జరగాల్సిందేనని ఒకవేళ సామాజిక న్యాయం జరగకపోతే ఖచ్చితంగా ఈ సమాజం ఊరుకోదని ఈ సందర్భంగా తెలియజేశారు. జనాభా దామాషా పద్ధతిన విద్య ఉపాధి ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో ఎవరి వాటా వారికి అందాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో విద్యావంతులకే విలువ ఉన్నదని విద్యావంతుల ద్వారానే సమాజాన్ని మేల్కొల్పనందుకు అవకాశం ఉంటుందని యాదవ విద్యావంతుల వేదిక చేస్తున్న ఈ ప్రయత్నం చాలా గొప్పదని అభినందించారు భవిష్యత్తులో కూడా యాదవ విద్యావంతుల వేదిక ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు యాదవ సోదరులు ఎన్నికలలో పోటీ చేసేటప్పుడు ప్రతి యాదవుడు కూడా యాదవులకే ఓటు వేయాలని ఎక్కడైనా ఇద్దరు ముగ్గురు యాదవులు కాంపిటీషన్లో ఉంటే ఒకరికి ఒకరు సమన్వయం చేసుకొని యాదవుల నుంచి ఆ సీటును చేజారకుండా ప్రయత్నం చేయగలరని సూచించారు.ప్రారంభోపన్యాసం చేస్తూ బైకని బాలు యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదవ విద్యావంతుల వేదిక మాట్లాడుతూ యాదవ కమ్యూనిటీలో విద్యాపరంగా సామాజికంగా వెనుకబాటును తొలగించుటకు యాదవ విద్యావంతుల వేదిక తన వంతు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కుల సంఘాల ప్రాముఖ్యత ఈ ఆధునిక కాలంలో సైతం ఉందని పేర్కొంటూ విద్య లో ముందున్న కులాలే రాజ్యాధికారం వైపు ప్రయాణిస్తున్నాయని విద్య ప్రాముఖ్యతను తెలియజేసి యాదవ కులములో అందరిని విద్యావంతులు గా చేయాలని పేర్కొన్నారు. సాంప్రదాయ కుల సంఘ సమావేశాలకు విరుద్ధంగా యాదవ విద్యావంతుల వేదిక ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించి యాదవ విద్యావంతులను సమాజానికి చేరువచేసే ప్రయత్నం చేస్తున్నదని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి యాదవ విద్యావంతుడు తనకు అందుబాటులో ఉన్న యాదవ సమాజానికి తన వంతు సహాయ సహకారాలు అందించి పే బ్యాక్ టు ది సొసైటీ అనే రీతిలో వారు సహాయం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

**యాదవుల చరిత్ర – సంస్కృతి** విద్యావంతుల పాత్ర అనే అంశంపై జుర్రు నారాయణ యాదవ్ మాట్లాడుతూ యాదవ చరిత్ర యయాతి పెద్ద కుమారుడు యదువు తో ప్రారంభమై, శ్రీకృష్ణుని కాలంలో ప్రఖ్యాతిగాంచిందని , తదుపరి శ్రీకృష్ణుని ముని మనుమడు వజ్రా సంతతి వారు దక్షిణ భారతదేశంలో రాజ్యాలు స్థాపించారని పేర్కొన్నారు. రాష్ట్ర కూట సామ్రాజ్యం, దేవగిరి యాదవ సామ్రాజ్యం,కాకతీయసామ్రాజ్యం,హొయ సాల సామ్రాజ్యం, విజయనగర సామ్రాజ్యం, మైసూరు రాజవంశం, కాటమరాజ రాజ్యం తదితర రాజ్యాలు ఉన్నట్లు పేర్కొన్నారు. నేపాల్ అధ్యక్షునిగా రామ్ భరణ్ యాదవ్ పని చేసినట్లు పేర్కొన్నారు. బాబా రాందేవ్ యాదవ్,యుగేందర్ యాదవ్, సూర్య కుమార్ యాదవ్, ములంచ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, అఖిలేష్ యాదవ్, భూపేందర్ యాదవ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, సినీ నటులు రజనీకాంత్, అర్జున్, సూర్య, రాజ్పాల్ యాదవ్ తదితరాయ్ యాదవ్ ప్రముఖులు ఉన్నట్లు పేర్కొన్నారు.యాదవసమాజంలోమూఢనమ్మకాలు – బాల్యవివాహాల నిర్మూలన అనే అంశంపై వెంకట్ నర్సయ్య యాదవ్ వారు మాట్లాడుతూ ఇప్పటికి యాదవ కమ్యూనిటీలో బాల్య వివాహాలు మూఢనమ్మకాలు చేతబడులు అనేటువంటి మూడో విశ్వాసాలు ఉన్నాయని వాటిని నిర్మూలించాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందని పేర్కొన్నారు.ఎస్ ఎన్ టి రిజర్వేషన్ అనే అంశంపై అంజన్న యాదవ్ మాట్లాడుతూ కమ్యూనిటీకి ఎస్ఎన్టిరిజర్వేషన్,పునరుద్ధరించాలని కోరారు.ధరణి – భూభారతి – న్యాయ సమస్యలు పై రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయని, భూతభారతి ద్వారాఆసమస్యలన్నిటికీ పరిష్కారాలు ఉన్నాయని పేర్కొన్నారు,ముఖ్య అతిథులుగా లక్ష్మణ్ యాదవ్ ముడా చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు వెంకట్ నర్సయ్య యాదవ్, రవికుమార్ యాదవ్, విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు అంజన్న యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ యాదవ్ లక్ష్మీ నరసింహ యాదవ్ అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, విజయ మోహన్ యాదవ్ దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షులు యాదవ విద్యావంతుల వేదిక.బత్తుల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దేవరకద్ర నియోజకవర్గం విద్యావంతుల వేదిక, ఉషాన్న యాదవ్, కృష్ణయ్య యాదవ్, రామాంజనేయులు యాదవ్,కిష్టయ్య యాదవ్,మహేష్ యాదవ్, రెడ్డి కుంట వెంకటేష్ యాదవ్, చెన్నయ్య యాదవ్, బత్తులశ్రీనివాస్, యాదవ్, ధనుంజయ్,యాదవ్,మల్లేష్,యాదవ్,శివకుమార్ యాదవ్,గోపాల్ యాదవ్,భీమన్నయాదవ్,రాములు యాదవ్,చందు యాదవ్ ,నాగన్న యాదవ్, తిరుపతయ్య యాదవ్, నరేందర్ యాదవ్,రాములు యాదవ్,శివకుమార్, యాదవ్,అంజయ్య యాదవ్,మందడి అంజనేయులు, మల్లికార్జున్ యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మరియు పీసీసీ కార్యదర్శి పి పోతురాజు ఏసు దాస్, స్థానిక నాయకులతో కలిసి అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అని, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా దేశ ఉపప్రధానిగా ఈ దేశానికి విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడని అన్నారు

## పురందేశ్వరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మండల నాయకులు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ను శనివారం నాడు పూర్వకంగా కలిసి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఇబ్రహీంపట్నం మండల బిజెపి నాయకులు. మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి, పార్టీ నాయకులు పయ్యావుల రాము ఆధ్వర్యంలో పురందేశ్వరిని కలిశారు.కొండపల్లి బొమ్మను అందజేసారు. రాముని ఆశీస్సులతో కూటమిపాలన లో ప్రజలందరికీ మంచి జరగాలని, శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించాలని పురందేశ్వరి అన్నారు.

# అప్పట్నుంచే నాకు ఆవేశం పెరిగింది



ప్రస్తుతం కన్నప్ప సినిమాతో ఎంతో బిజీగా ఉన్నారు సీనియర్ నటుడు మోహన్ బాబు. కన్నప్ప సినిమాలో మహదేవ శాస్త్రి పాత్రలో నటించిన ఆయనే ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించారు. మంచు విష్ణు హీరోగా ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కావాల్సింది కానీ ఇప్పుడా సినిమాను వాయిదా వేశారు.రీసెంట్ గా ఓ పాడ్‌కాస్ట్ లో పాల్గొన్న మోహన్ బాబు కన్నప్ప సినిమా గురించి, ఆయన పర్సనల్ లైఫ్ గురించి, సోషల్ మీడియాలో తనపై వస్తోన్న ట్రోలింగ్స్ గురించి ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. జీవితంలో ఎన్నో ఎదుర్కొని తాను ఈ స్థాయికి వచ్చినట్టు తెలిపిన మోహన్ బాబు ఎవరికీ చెప్పకుండా 4 కి.మీ నడుచుకుంటూ వెళ్లి మరీ రాజమకుటం అనే సినిమా చూసినట్టు చెప్పారు.1975లో స్వర్గం– నరకం అనే సినిమాలో విలన్ గా దాసరి నారాయణరావు తనకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చారని, అప్పట్నుంచి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ కంటిన్యూ అవుతున్నానని, ప్రతిజ్ఞ సినిమాతో ప్రొడ్యూసర్ గా మారానని, తన బ్యానర్ ను సీనియర్ ఎన్టీఆర్ ప్రారంభించారని, ఆ ప్రారంభోత్సవానికి చంద్రబాబు నాయుడు క్లాప్ కొట్టారని, తన సొంత బ్యానర్ లో ఆస్తులన్నింటినీ తాకట్టు పెట్టి మరీ మేజర్ చంద్రకాంత్ సినిమా తీశానని, అన్న ఎన్టీఆర్ గారు ఎంత వద్దని చెప్పినా వినకుండా మొండిగా ఆ సినిమా తీశానని, ఆ సినిమా మంచి సక్సెస్ అయిందని మోహన్ బాబు తెలిపారు.జీవితంలో తాను కోరుకున్నవన్నీ జరిగాయంటున్న మోహన్ బాబు, రాజకీయాలు తనకు సెట్ అవ్వవన్నారు. మిగిలిన జీవితాన్ని పిల్లలతో సరదాగా గడుపుతూ మంచి పాత్రలేవైనా వస్తే చేసుకుంటూ వెళ్లాలనుకుంటున్నట్టు ఆయన చెప్పారు. ఇప్పటివరకు సుమారు 560 సినిమాలు చేశానని చెప్తున్న ఆయన, తన సినిమాలు ఫెయిలైనా, నటుడిగా తానెప్పుడూ ఫెయిలవలేదని అన్నారు. తనకు ఆవేశం ఎక్కువని, కానీ ఎప్పుడూ ఎవరికీ ఎలాంటి అపకారం చేయలేదని, తననే చాలా మంది మోసం చేశారని, అప్పట్నుంచే తనకు ఆవేశం పెరిగిందని, ఆ ఆవేశమే తనకు నష్టాన్ని కలిగించిందని మోహన్ బాబు పేర్కొన్నారు.ఇక సోషల్ మీడియాలో వచ్చే ట్రోలింగ్స్ తాను కూడా చూస్తుంటానని, వాటిని అసలు పట్టించుకోనంటున్న మోహన్ బాబు, పక్క వాళ్లు నాశనమవ్వాలని ఎప్పుడూ కోరుకోకూడదని, అలా కోరుకుంటే ముందు మనమే నాశనమవుతామని అన్నారు. ట్రోల్ చేసి ఎదుటివారిని బాధ పడితే వాళ్లకేం వస్తుందో ఇప్పటికీ కాదంటున్న మోహన్ బాబు, దేవుడి దయ వల్లే కన్నప్ప సినిమాలో ఛాన్స్ వచ్చిందని, శివుని ఆశీస్సులతోనే కన్నప్ప సినిమా పూర్తైందని అన్నారు.

## గ్లోబల్ బ్యూటీ టాలీవుడ్ ని రౌండప్ చేస్తోందా?

గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా టాలీవుడ్ ని సైతం రౌండప్ చేస్తోందా? ఇక్కడా అమ్మడు స్ట్రాంగ్ కెరీర్ బిల్డ్ చేసుకునే పనిలో ఉందా? అంటే సంకేతాలు అలాగే అందుతున్నాయి. అమ్మడు ఇప్పటికే సూపర్ స్టార్ మహేష్ హీరోగా నటిస్తోన్న ఎస్ ఎస్ ఎంబీ 29లో హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. రాజమౌళి దర్శకత్వం వహిస్తోన్న చిత్రం కోసం జక్కన్న ఏరికోరి మరీ ఎంపిక చేసాడు. పీసీ కోసం న్యూయార్క్ వెళ్లి మరీ స్టోరీ చెప్పొచ్చాడు.పీసీ భాగమైతే పాన్ వరల్డ్ మార్కెట్ లో బిజినెస్ పరంగా వర్కౌట్ అవుతుందని ఇలా ప్లాన్ చేసాడు. అందుకుగానూ అమ్మడికి భారీ గా పారితోషికం కూడా చెల్లిస్తున్నారు. ఇదే పీసీ కెరీర్ లో ఇండియా వైడ్ చూసుకుంటే తొలి హాయ్యెస్ట్ రెమ్యునరేషన్ అవుతుందని తెలుస్తోంది. ఇలా పీసీని తీసుకు రావడంతో ప్రాజెక్ట్ స్పాన్ కూడా పెరిగింది.తాజాగా పీసీ గురించి ఓ ఇంట్రెస్టింగ్ లీక్ అందింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్–అట్లీ ప్రాజెక్ట్ కి కూడా ఈభామనే హీరోయిన్ గా తీసుకుంటున్నారు? అనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో జోరందుకుంది. అట్లీ ఎలాగైనా ఈ ప్రాజెక్ట్ లో పీసీని భాగం చేయాలని ట్రై చేస్తున్నాడుట. పీసీ రెండుసార్లు ఇండియాకి వచ్చిన నేపథ్యంలో ఆమెని కలవడం జరిగిందిట. ఇటీవలే దుబాయ్ నుంచి న్యూయార్క్ కూడా వెళ్లి అమ్మడిని మీట్ అయినట్లు వార్తలొస్తున్నాయి.ఈ విషయంలో పీసీ నుంచి కూడా అట్లీకి పాజిటివ్ గానే రెస్పాన్స్ వస్తోందిట. చూద్దాం చేద్దాం అన్నట్లు పీసీ బధులిస్తుందని టాక్ వినిపిస్తుంది. ప్రస్తుతం పీసీ హాలీవుడ్ బిజీగా ఉంది. రెండు డాక్యుమెంటరీలతో పాటు మూడు సినిమాల్లో నటిస్తోంది.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అపన్నహస్తం

● పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ ఏప్రిల్ 5(వార్తా ప్రభ)** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు అపన్న హస్తం అని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారంతొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది పట్టణ కేంద్రంలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న మండలంలోని వీవిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు సుమారు18,28,000 రూ.,విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే,ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు, వైద్య%శీ% ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైనా చెక్కులను జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడే అందించడం జరుగుతుందన్నారు.,రాష్ట్ర ఒకవైపు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కూడా పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు.,గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారి పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవి అని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు,ప్రజలందరూ సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిపించవలసిన బాధ్యత మన పార్టీ నాయకులపై ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాజీ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంజి ప్రసాద్ రెడ్డి, తూనం శ్రావణ్ గంజి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాందాడి అచ్చిరెడ్డి, మడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎన్నం సోమిరెడ్డి అరిపిరాల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గద్దల పరుశురాం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోజూ జొన్న రొట్టెలు తింటే ఆ వ్యాధికి చెక్ పెట్టినట్టే.. శుభవార్త చెప్పిన పరిశోధకులు

ఈరోజుల్లో చాలామంది ఆరోగ్యం కోసం జొన్న రొట్టెలను ఎంచుకుంటున్నారు. బరువు తగ్గాలన్నా, ఊబకాయం నివారించాలన్నా ఇవే ఉత్తమమని నిపుణులు కూడా సిఫార్సు చేస్తున్నారు. అయితే, ఇవి మాత్రమే కాదు రోజూ జొన్న రొట్టెలు తినడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు మన జోలికి రావట. మరి జొన్న రొట్టెలు తినడం వల్ల శరీరంలో ఇంకా ఎలాంటి మార్పులు వస్తాయో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.బరువు తగ్గాలని కోరుకునేవారు, మధుమేహ సమస్య ఉన్నవారు రాత్రి భోజనంలో అన్నం బదులు చపాతీలను ఎక్కువగా తింటున్నారు. ఇటీవలి కాలంలో జొన్న రొట్టెలకు ఆదరణ బాగా పెరిగింది. జొన్నల్లో ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయని ఎన్ఐహెచ్ (నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్) నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇతర ధాన్యాలతో పోలిస్తే, జొన్నల్లో శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడమే కాక, దీర్ఘకాలిక రోగాల ప్రమాదాన్ని తగ్గిస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. రోజూ వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఏం జరుగుతుందో ఇక్కడ చూద్దాం.జొన్నల్లో విటమిన్ బి1, బి2, బి3తో పాటు ఫైబర్, ప్రోటీన్, ఇనుము, కాల్షియం వంటి ఖనిజాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతో పాటు కండరాలను బలోపేతం చేస్తాయి. చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ ఈ పోషకాలు కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు అంటున్నారు. అలాగే, రక్తంలో ఆక్సిజన్ సరఫరాకు అవసరమైన ఇనుము జొన్న రొట్టెల్లో ఎక్కువగా ఉంటుంది.జొన్న రొట్టెల్లో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు ఎక్కువగా ఉండటం వల్ల ఎముకలు మరియు బలంగా, ఆరోగ్యంగా ఉంటాయి. రోజూ వీటిని తీసుకోవడం ద్వారా ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది.గోధుమలతో పోల్చితే జొన్నల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా, స్థిరంగా పెరుగుతాయి. దీని వల్ల మధుమేహం ఉన్నవారికి జొన్న రొట్టెలు ఎంతో ఉపయోగకరం. 2017లో 'జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ మెటబాలిజం'లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో, జొన్న రొట్టెలు తినడం వల్ల టైప్–2 డయాబెటిస్ రోగుల్లో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గాయని పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ కుమార్ బృందం తెలిపింది.రోగ నిరోధక శక్తి: జొన్న రొట్టెలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.జీర్ణ శక్తి: ఇందులోని ఫైబర్ జీర్ణ వ్యవస్థను సమర్థవంతంగా పనిచేయడానికి తోడ్పడుతుంది.బరువు నియంత్రణ: రెండు జొన్న రొట్టెలు తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది, ఇది బరువు తగ్గాలనుకునేవారికి ఎంతో ఉపయోగం.మంట తగ్గింపు: జొన్నల్లోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోకెమికల్స్ శరీరంలో మంటను తగ్గిస్తాయి.గుండె ఆరోగ్యం: కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

# నల్లగొండ జిల్లాలో జోరుగా నకిలీ మద్యం

**నల్లగొండ, ఏప్రిల్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):** నాన్‌డ్యూ టీ పెయిడ్(ఎన్‌డిపి)మద్యం విక్రయాలకు అడ్డా బ్రాండెడ్ బాటిల్స్ మూతలు తీయడం.. తక్కు వ ధర లిక్కర్ కలవడం.. మళ్ళీ యధావిధిగా బా టిల్స్ తయారు చేయడం.. ఇదంతా కొందరు ని పుణులు చేసే పని. ఈ తతంగాన్ని గతంలో పోలీసులు ఛేదించారు. కట్టడిచేసే ప్రయత్నం చేశా రు. కానీ ఇప్పుడు ఏకంగా స్పిరిట్, అందులో క లిపే లిక్విడ్స్‌తోనే బ్రాండెడ్ మద్యం తయారీ చే స్తున్నారు. ఇందులో నైపుణ్యత సాధించిన కొం దరు కేటుగాళ్ళు స్పిరిట్‌ను ఖరీదైన లిక్కర్‌లో నింపి యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని మారుమూల వైన్స్‌షాపు లు, బెల్ట్‌షాపులను టార్గెట్‌గా చేసుకొని నకిలీ మ ద్యం దందా సాగిస్తున్నారు. గత కొన్నేళ్ళుగా ఈ దందా సాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. వ్యవసాయ క్షేత్రాలు, తోటలను అడ్డాగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా నకిలీమ ద్యం తయారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తయారీకి పెట్టుబడి పెట్టడం.. తయారుచేసిన బాటిల్స్ పెద్దమొత్తంలో తరలిస్తూ విజయవాడకు చెందిన ఓ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచా రం.నల్లగొండ జిల్లాలోని కనగల్, నాంపల్లి మం డలాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు విజయవాడ కు చెందిన సూత్రధారితో చేతులు కలిపి దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వేసి మెరుపుదాడులు చేయడంతో నకిలీ మద్యం దందా వ్యవహారం బట్టబయలైంది. కనగల్ మండలం, యడవల్లికి చెందిన ఓ పార్టీ నేత భార్గవ్ ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ఆయన నుంచి సమాచారం సేకరించి నాంపల్లి మండలం, గానుగుపల్లిలో పండ్ల వ్యాపారి రమేష్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో దాడులు చేసి 1500 లీటర్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో దాచిన స్పిరిట్‌ను పట్టుకున్నారు. ఈ వ్యవహారాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకొని అసలు సూత్రధారులు, పాత్రధారులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీగంతా లాగి అసలు డొంకను కదిలించేందుకు కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. స్పిరిట్‌తో బ్రాండెడ్ మద్యం తయారీ చేస్తున్నట్లు కేటుగాళ్ళు ఒప్పుకోవడం.. వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకే విక్రయాలు చేసినట్లు చెప్పడంతో ఖరీదైన మందు తాగిన మందుబాబులు తాము తాగింది స్పిరిటా? అంటూ భయపడిపోతున్నారు.వ్యవసాయ క్షేత్రాలు, బత్తాయితోటలను సేఫ్‌జోన్‌లుగా ఎంచుకున్న కేటుగాళ్ళు స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారీ చేస్తున్నారు. జిల్లాలోని పలుప్రాంతాల్లో ఈ దందా సాగుతున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్ మండలంలో.. మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి, మర్రిగూడ, చండూరు తదితర ప్రాంతాల్లో దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. లోతైన గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో స్పిరిట్‌ను ఉంచి అవసరమైనప్పుడు బయటకు తీస్తూ లిక్కర్ తయారుచేయడం.. అక్కడి నుండి గుట్టుచప్పుడు కాకుండా వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకు సప్లయి చేస్తున్నట్లు పోలీసు విచారణలో వెల్లడైనట్లు సమాచారం.ఎన్‌డిపి మద్యం.. నకిలీమద్యం.. సీసాల మూతలు పీకి నీళ్ళు కలిపి మందు తయారు చేయడం.. నాటుసారా తయారీ.. వంటి ఘటనలు జరుగకుండా ఎక్సైజ్ శాఖ నిరంతరం నిఘా పెట్టాలి. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కట్టడిచేసే పనిలో నిమగ్నం కావాలి. కానీ తాజా పరిస్థితులు చూస్తుంటే నల్లగొండ జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనితీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ మద్యం తయారీని గుట్టురట్టు చేసే వరకు ఎక్సైజ్ శాఖ ఏమాత్రం శ్రద్ధ వహించకపోవడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. తయారీదారులు.. విక్రయదారులపై తూతూ మంత్రంగా దాడులు చేసి 'మమ' అనిపిస్తున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో స్పిరిట్, లిక్విడ్స్‌తో పెద్ద మొత్తంలో బ్రాండెడ్ బాటిల్స్ తయారుచేస్తుంటే ఎక్సైజ్ అధికారులు మొద్దునిద్రపోతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి నకిలీ మద్యం తయారీని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకం : గుడివాడ టిడిపి నాయకులు

● గుడివాడ టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు, జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు..





**గుడివాడ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని గుడివాడ టిడిపి నాయకులు అన్నారు. స్థానిక ఏలూరురోడ్ లోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు.. జయంతి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడారు.. దళిత సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఉన్నతమైనదని తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వెల్లడించారు. అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ కన్న కలలను సాకారం చేసే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ(నాని), ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్ రావు, పంద్రాజు సాంబశివరావు, సయ్యద్ జబీన్, పోలాసి ఉమామహేశ్వరరావు, సమ్మెట బ్రాహ్మజీ, గడ్డం ప్రకాష్ దాస్, మెరుగు మోజెష్, కనకాంబరం, వసంతవాడ దుర్గారావు, కంచర్ల సుధాకర్, వేశపోగు ఇమ్మానుయేల్, యార్లగడ్డ సుధారాణి, కాజ శ్రీనివాస్, రామిదేని వేణుబాబు, రెడ్డి షణ్ముఖ, అందుగుల ఏసుపాదం, చాగంటిపాటి దేవేంద్రుడు, వంగపండు ఆదినారాయణ, సింగవరపు ప్రభాకర్, పొగిరి రమణ, కోడూరు ప్రభు, బుర్రడా మధుసూదన్, గొర్ల శ్రీ లక్ష్మి, వీరమాచినేని శైలజ, రాజేశ్వరరావు, పులివర్తి డేవిడ్ బాబు, రబ్బానీ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ ఆఫీసులో.. :** శనివారం ఉదయం గుడివాడ, జనసేన పార్టీ కార్యాలయం నందు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉపప్రధాని బాబు జగజీవన్ రామ్ గారి ఆశయాలు ముందుకు తీసుకు వెళ్తాము అని, అలాగే ఆయన అడుగుజాడలలో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండలం అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, జనసేన పార్టీ మండలం నాయుకులు కలపాల చైతన్య, కాటూరి చంటి, రవి, నాగబాబు, కోటేశ్వరరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



**గుడివాడ, బొమ్ములూరు గ్రామంలో.. :** భారత దేశం ఉప ప్రధాని గౌరవ శ్రీ॥ బాబూ జగ్జీవన్ రాం గారి 117 వ జయంతి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తా శివరామకృష్ణ (చంటి) గారు అలాగే మల్లాయి పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మెట బ్రహ్మజీ గారు పాల్గొన్నారు. శ్రీ బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బొమ్ములూరు గ్రామం శ్రీ బాబూ జగ్జీవన్‌రాం అభిమానులు ప్రజలు గుత్తా శివరామకృష్ణ (చంటి) గారికి శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు.

**గుడివాడలో జగజ్జీవన్ భవనం నిర్మాంచాలి.. :** శనివారం జనసేన పార్టీ జిల్లా కార్యాలయం అనుబంధ ఆఫీస్ జనసేన పార్టీ జిల్లా నాయకులు పాలంకి సారధి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. రాబోయే రోజుల్లో గుడివాడలో జగజ్జీవన్ భవనం నిర్మించాలని జనసేన పార్టీ ప్రధాన డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో గుడివాడ పురపాలక సంఘం ఆధీనంలో ఉన్న సలాం కేటాయించి తగిన నిధులు ఇచ్చే విధంగా తాము మా పార్టీ అధినేతకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ దృష్టికి వెళ్తామని, అలాగే నిర్మాణానికి మా వంతు సహాయ సహకారం కూడా అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కాపునాడు రాధా రంగా మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**వాకర్స్ & మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో.. :** స్థానిక గుడ్‌మెన్‌పేట నందు గల బాబు జగజ్జీవనరామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డివి సత్యనారాయణ, లక్ష్మీనారాయణరెడ్డి, చలువాది మోహన్‌రావు, డిస్ట్రిక్ట్ డిప్యూటి గవర్నర్ పామర్తి కేశవ, వీరశేఖర్, బత్తిన శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ నారాయణరెడ్డి తదతరులు పాల్గొన్నారు. అలాగే ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సభ్యులు పాల్గొని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. దీవెన, సెక్రటరీ వి ప్రతిమ, ట్రెజరర్ ఎం. కృష్ణకుమారి, వైస్ ప్రెసిడెంట్ విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి అధ్వర్యంలో.. :** స్థానిక బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అధ్వర్యంలో ఆపార్టీ నాయకులు బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించి.. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సూరే గాంధీ, అంగడాల సురేష్, వాసుపల్లి రాంప్రసాద్, దొండపాడు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో రూ.21.93 కోట్లతో.. 57.98 కిలోమీటర్ల సి.సి రోడ్లు నిర్మాణపనులు పూర్తి -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● గుడ్లవల్లేరు - ముదినేపల్లి రహదారి నిర్మాణానికి మరో రూ.2.50 కోట్లు మంజూరు.. కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను.. కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందనీ.. గుడివాడ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం బైపాస్ రోడ్డు మరియు ముదినేపల్లి – గుడ్లవల్లేరు రహదారుల అభివృద్ధికి ఐదు కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలో గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే రూ.21.93కోట్లతో.. 57.98 కిలోమీటర్ల మేర సిసి రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేశామన్నారు. గుడివాడ పట్టణం మరియు నియోజకవర్గ వ్యాప్తంగా రానున్న రెండు మూడు నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మైలవరంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు




**మైలవరం,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** ప్రజల సౌకర్యార్థం లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలోని స్థానిక బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల వద్ద సిమెంట్ బల్లలు శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ మైలవరం జెడ్ సి జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మైలవరం పరిసర ప్రాంతాల వారు వివిధ పనుల నిమిత్తం మైలవరం పట్టణానికి వస్తుంటారని వారు కూర్చునేందుకు బల్లలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీధర్, ట్రెజరర్ నాగభూషణం, లైన్స్ మెంబర్లు తాడేపల్లి వెంకటేశ్వరరావు, ఏ.చంద్రశేఖర్, తిమ్మన దినేష్ బాబు, శీలం రామిరెడ్డి, పులిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

● జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన కూటమి నాయకులు.. రోగులకు పండ్లు పంపిణీ చేసిన టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ...




**గుడివాడ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ ఇందిరాదేవి, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ, హాస్పిటల్ కమిటీ పెద్దలు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం హాస్పటల్లోని రోగులకు కూటమి నాయకులు పండ్లు పంపిణీ చేశారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని అంకితం చేశారని, అత్యున్నత పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు జగ్జీవన్ రామ్ సేవలను దేశం ఎన్నటికీ మరవదని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్ దయానందం, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని), హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, సిహెచ్. దేవేంద్రుడు, మరీదు కరుణ, నాగరాజు, సూపర్నెంట్ డా॥ ఎస్. ఇందిరాదేవి, ఆర్.ఎం.ఓ కృష్ణ దొర మరియు డాక్టర్స్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో తూర్పు బజారున త్రిమూర్తుల విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రావ్ జయంతివేడుకలునిర్వహించిన్నారు. ఈ సందర్భంగా వై సీపీ మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు మార్లడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, కీ అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత మాజీ ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. నేడు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో తూర్పు బజార్ నందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు, ఎంపీపీ మార్కాపూడి గాంధీ , రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య , నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు దేరెంగుల శ్రీను , మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య , మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కాకాని హరి , గ్రామ వైసీపీ నాయకులు గుడిమెట్ల శంకర్ , నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మెండేం రామారావు ,ఎంపీటీసీ సభ్యులు చాట్ల సుశీల ,ట్రస్ట్ బోర్డు మెంబర్, ఎస్సి సెల్ నాయకులు గడాటి పెద్దోడు ,బిసి యువ నాయకులు మల్లెబోయిన సైదులు ,ఎస్సి సెల్ నాయకులు బొడ్డు రవి , శనగపాడు ఎంపీటీసి కీసర లోకేష్ , అనిగండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు యానాలా సురేష్ , గుమ్మడిదుర్రు సర్పంచ్ సుధాకర్ , దారేళ్ళి రాజ్ కుమార్ ,చాట్ల సురేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ నల్లబోతుల వెంకటేష్,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని 125 పాల సంఘములకు బోనస్ పంపిణీ



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని 125 పాల సంఘములకు గాను 2024 – 2025 ఆర్థిక సంవత్సరంకు గాను 3 వ విడత నాలుగు నెలల బోనస్ 2,13,88,339/- రూపాయల చెక్కులను చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు చేతులమీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోర్డ్ డైరెక్టర్ శనగల వెంకట శివజ్యోతి, ఫీడ్ కమిటీ సభ్యులు పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చల్లా అన్వేష్ కుమార్, క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు, సంఘ అధ్యక్షులు,వేతన కార్యదర్శిలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు . తదనంతరం సంఘ అధ్యక్షులు వరదల సమయంలో యూనియన్ మునిగిపోయి నష్టాలలో ఉన్న రైతులకు పాల రేటు పెంచి, బోనస్ లను సక్రమంగా ఇచ్చినందుకు గాను చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు ని పుష్పగుచ్చలతో, శాలువాలతో సత్కరించారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరులేనిది : వీరవల్లి సర్పంచ్ పిల్లా అనిత



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పిల్లా అనిత , ఉససర్పంచ్ లంక అజయ్, మాజీ సర్పంచ్ పిల్లా రామారావు సచివాలయం సిబ్బంది, దళీత నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ,బి ఆర్ అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ పిల్లా అనిత మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరులేనిదన్నారు. ఉప ప్రధానిగా ఓటమి ఎరుగని పార్లమెంటిరియన్ గా నిలిచారని గుర్తుచేసారు. ఆయన చేసిన సేవలను గుర్తించి భారత రత్న ఇవ్వాల్సిన అవసరముందని డిమాండ్ చేసారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ పిల్లా రామరావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశసేవకుడిగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆయన దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ లంక అజయ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయం, సమాజంలో మార్పులు తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానంగా ఎదగాలన్నది ఆయన లక్ష్యమని పంచాయతీ సెక్రటరీ సురేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ , సచివాలయం సిబ్బంది సెక్రటరి ప్రసాద్, ఏఎన్ ఎం కమలకుమారి, డిజిటల్ అసిస్టెంట్ ప్రభాకర్ పలువురు ఆశా వర్కర్లు , దళీత నాయకుల గ్రామస్తులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్ డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్/కరప,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ బాపు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పాయకరావుపేట పరిశీలకులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప గ్రామం పెనుగుదురు గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కరపలో ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో జిల్లా టిడిపి కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా తో కలిసి పాల్గొన్నారు మ.కరపలో తెలుగుదేశం మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షులు బండారు మురళి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్ గంగాధర్, కొండబాబు తదితరులతో కలిసి పాల్గొనడం జరిగింది. పెనుగుదురులో దొండపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి నారాయణరావు, బండారు మురళి, తుమ్మలపల్లి గోవిందరాజులు, తుమ్మలపల్లి మాచర్ల రావ్ కలసి పాల్గొనడం జరిగింది. నడకుదురు గ్రామంలో మెండు గోవిందు ఆధ్వర్యంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజా మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. నెహ్రూ ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా మొదట పనిచేశారు అలాగే భారత ఉప ప్రధానిగా గ్రీన్ రెవల్యూషన్ కొరకు పాటుపడి పాల్గొనడం ఇండో పాక్ యుద్ధం సమయంలో రక్షణ శాఖ మంత్రిగా మెరుగైన బాధ్యతలు నిర్వర్తించి భారతదేశానికి మంచి కీర్తి ప్రతిష్టలతో తెచ్చిన మహానుభావుడు జగ్జీవన్ రామ్ అని డాక్టర్ చప్పిడి నులుకుర్తి,శ్రీనివాస బాబా కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు, గీసాల వెంకటేశ్వరరావు, దమ్ము నూకరాజు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు. పెనుగుదురు గ్రామంలో చీరల పంపిణీ చేశారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**అమలాపురం,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** జిల్లా పోలీసు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎస్పీ బి.కృష్ణారావు, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ఎస్పీతో పాటు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఏ.వి.ఆర్.పి.బి.ప్రసాద్ సిబ్బందికి బాబు జగ్జీవన్ రామ్ గొప్పతనం వివరించి మిఠాయిలు పంచారు.

## సామాజిక సమానత్వం కోసం బాబు జగ్జీవన్ సేవలు నిరూపమానం

● కుల వివక్ష, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ మహనీయుడు ● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాజులూరు/ కె గంగవరం,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** దేశంలో సామాజిక సమానత్వం కోసం, దేశ సమైక్యత కోసం డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వర్ణించలేనిదని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలోని కె గంగవరం మండలంలో, కె. గంగవరం, పాణింగపల్లి, అముజూరులో జరిగిన జయంతి వేడుకలు కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ పాల్గొని ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ప్రశంసించారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానమని, దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుట కాజులూరు మండలంలోని గొల్లపాలెం అరుంధతి పేట, కాజులూరు జగజ్జీవన్ నగర్, కుయ్యేరు గ్రామంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో మంత్రి సుభాష్ పాల్గొని కేకు కోసి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 40 ఏళ్ల పాటు వివిధ శాఖల్లోను, దేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించారన్నారు. బీహార్ లోని వెనుకబడిన నిరుపేద కుటుంబంలో పుట్టి, భారతదేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణం అన్నారు. ముఖ్యంగా దళిత జాతి ఉద్ధరణ కోసం ఉద్యమాలు చేపట్టి, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని విజయవంతంగా చేపట్టారు అన్నారు. దేశంలో కరువు విలయ తాండవం చేసిన రోజుల్లో ఆయన చేసిన కృషి అనితర సాధ్యమన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిరంజీవి హాస్పిటల్లో హైబ్రిడ్ వ్యాస్క్యులర్ చికిత్సలు

● అత్యాధునిక చికిత్సలతో పాదాలకు, ప్రాణాలకు రక్షణ ● తెలుగు రాష్ట్రాల్లో హైబ్రిడ్ చికిత్సలందిస్తున్న ఏకైక ఆసుపత్రిగా అరుదైన ఘనత ● అత్యంత క్లిష్టమైన 100కి పైగా కేసులకు హైబ్రిడ్ విధానంలో విజయవంతంగా చికిత్సలు.. ఐదు వేల వెరోకోస్ వెయిన్స్ చికిత్సలతో రికార్డు ● చిరంజీవి హాస్పిటల్లో అందుబాటులోకి ఆరోగ్యశ్రీ సేవలు ● ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ఇద్దరు పేషెంట్లకు హైబ్రిడ్ చికిత్సలతో స్వస్థత ● దేశంలోని తొలిసారిగా ఈ తరహా ఆధునిక చికిత్స





**హైదరాబాద్,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లో మరెక్కడా లేని అత్యా ధునిక హైబ్రిడ్ వ్యాస్క్యులర్ చికిత్సలను చిరంజీవి హాస్పిటల్లో అందిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి హైబ్రిడ్ చికిత్సలతో పేషెంట్ల పాదాలకు.. వారి ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు 100కి పైగా అత్యంత క్లిష్టమైన కేసుల్లో హైబ్రిడ్ చికిత్సలందించి మెరుగైన ఫలితాలు సాధించారు. ఇటీవల, అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ఇద్దరు పేషెంట్లకు హైబ్రిడ్ చికిత్సలందించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. చికిత్సానంతరం కోలుకున్న ఆ ఇరువురు పేషెంట్లు.. చిరంజీవి హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేపీహెచ్బీ కాలనీలోని చిరంజీవి హాస్పిటల్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ సంజీవరావు మాట్లాడుతూ.. హైబ్రిడ్ చికిత్సల్లో గొప్ప మైలురాళ్లుగా నిలిచిపోయే రెండు చికిత్సలను తమ హాస్పిటల్ నందు ఇటీవల విజయవంతంగా నిర్వహించామని అన్నారు. యాంజియోప్లాస్టీ, స్టెంటింగ్, ఓపెన్ సర్జరీలను అత్యాధునిక నైపుణ్యంతో సంయుక్తంగా నిర్వహించడాన్ని హైబ్రిడ్ చికిత్సగా పిలుస్తామని వివరించారు. సిద్ధయ్య అనే పేషెంటుకు ఉదార పొట్ట భాగంలో డీవీటీ సమస్య కారణంగా గతంలో వేరే హాస్పిటల్ నందు ఐవీసీ ఫిల్టర్ అమర్చారు. అయితే, కొద్ది రోజుల తర్వాత ఆ ఫిల్టర్ పక్కకు జరిగి పేగులోకి వచ్చి చేరింది. తత్ఫలితంగా పేషెంట్ భరించలేనంత నొప్పితో బాధపడుతూ ఉన్నాడు. నొప్పిని భరించలేక చివరికి ఆత్మహత్య చేసుకోవాలని స్థాయిలో కుంగుబాటుకు గురయ్యాడు. అటువంటి పరిస్థితుల్లో ఉన్న సిద్ధయ్యకు హైబ్రిడ్ విధానంలో పేషెంట్ మెడ భాగం ద్వారా ఫిల్టరును తొలగించగలిగాం. ఈ తరహా చికిత్స మన దేశంలో ఇదే మొట్టమొదటిదని చెప్పొచ్చు. మరో కేసులో, ఫకీరా అనే వ్యక్తి కాలి పై భాగంలో రక్తనాళం పూర్తిగా మూసుకుపోయింది. అందువల్ల పేషెంట్ విపరీతమైన నొప్పితో బాధపడుతుండేవాడు. కాలును తొలగించడం తప్ప వేరే మార్గం లేదని అనేక మంది వైద్యులు చెప్పిన దరిమిలా, చిరంజీవి హాస్పిటల్లోని హైబ్రిడ్ చికిత్సల గురించి తెలుసుకుని వచ్చారు. సదరు పేషెంటుకు హైబ్రిడ్ టెక్నాలజీతో చిన్న కోతతో యాంజియోప్లాస్టీ స్టెంటింగ్ తో పాటు థ్రాంబెక్టమీ చేశాం. ఈ చికిత్సతో పేషెంట్ కాలిని తీసెయ్యకుండా కాపాడటమే కాకుండా అతడు మామూలుగా నడవగలిగేలా చేయగలిగాం. ఈ ఇరువురు పేషెంట్లు చికిత్స అనంతరం మూడు నెలలకు పూర్తిగా కోలుకుని సాధారణ జీవనం గడపగలుగుతున్నారు. ఈ తరహా హైబ్రిడ్ చికిత్సలను 100కు పైగా నిర్వహించామని, రెండు తెలుగు రాష్ట్రాల్లో మరెక్కడా ఇంత పెద్దసంఖ్యలో ఈ చికిత్సలు నిర్వహించలేదని డాక్టర్ సంజీవరావు తెలిపారు. తమ హాస్పిటల్ నందు ఐదువేలకు పైగా వెరికోస్ వెయిన్స్ చికిత్సలు, అనేక అయోటిక్ సర్జరీలు పూర్తి చేసి రికార్డు సృష్టించామని అన్నారు. తమ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో వచ్చాయని, అత్యాధునిక వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చెప్పారు. వాస్క్యులర్ సర్జరీలు, కార్డియాలజీ, యూరాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ప్లాస్టిక్ సర్జరీ, డయాలసిస్ చికిత్సలు, ఏవీ ఫిస్టులా సర్జరీ సేవలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్నామని వివరించారు. రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జరీ సేవలు తమ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ సంజీవరావు వెల్లడించారు. ఈ సమావేశంలో, హైబ్రిడ్ చికిత్సలతో స్వస్థత పొందిన సిద్ధయ్య, ఫకీరా పాల్గొని.. తమకు చికిత్సనందించి పునర్జీవితం ప్రసాదించిన వైద్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో చిరంజీవి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ లీనా, డాక్టర్ కె. వంశీకృష్ణ, డాక్టర్ శిల్ప, డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు



**నందిగామ/ ముప్పాళ్ళ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** నియోజకవర్గం పరిధిలోని చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వచ్చిన చంద్రబాబు గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల,భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు.కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

## వెంకట్రావమ్మ ఇంటిలో కాఫీ చేసి, వారి కుటుంబ సభ్యులకి అందజేసిన సీఎం





**నందిగామ/ముప్పాళ్ళ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగజీ వన్ రామ్ 117వ జయంతి సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని చందర్లపాడు మం డలం ముప్పాళ్ళ గ్రామంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్ర మంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు "మార్గదర్శి – బంగారు కుటుంబం" కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబం గా ఎన్నికైన వెంకట్రావమ్మ ఇంటినీ సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంకట్రావమ్మ ఇంటిలో స్వయంగా గ్యాస్ స్టవ్ వెలిగించి కాఫీ పెట్టి కుటుంబ సభ్యులు అందించడంతోపాటు వారితో కొద్దిసేపు ముచ్చటించారు.

## ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వ భరోసా

● విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలను అందించిన ముఖ్యమంత్రి



**నందిగామ/ ముప్పాళ్ళ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నియోజవర్గం లోని చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు.ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్–ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడారు.మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.

## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు

### కావాలి: గన్నవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గరికపాటి



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గన్నవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గరికపాటి శివశంకర్ అన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాపులపాడు మండలం పెరికీడు వంతెన వద్ద సింగవరపు దుర్గారావు ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం శివశంకర్ ప్రారంభించారు. మొదటి రోజు కావటంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎండవేడిమి కి తట్టుకోలేక అల్లాడుతున్న ప్రజలకు, ప్రయాణికులకు మనవంతుగా మంచినీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాడి శ్రీనివాసరావు, యలకుర్తి ప్రసాద్, రామిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** దేశ మాజీ ప్రధాని అట్టడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా బాపులపాడు గ్రామంలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉంటున్న పేదవారికి జీవన ఉపాధి చేసుకొనుటకు స్రవంతి ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ బడ్డీలు, టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లు పంపిణీ చేసారు. ఓగిరాల గ్రామానికి చెందిన మహిళకు వీల్ చైర్ ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు జనసేన పార్టీ నాయకులు చలమలశెట్టి రమేష్,డిసి ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్,నూలు నరసింహారావు, టీడీపీ నాయకులు సుధాకర్, దాసరి బెనర్జీ, జాస్తి భూపతి రావు, మేడేపూడి రామ్మోహన్ రావు,వీరమాచినేని బుజ్జి, కడగల శ్రీనివాసరావు,నీలం శ్రీధర్ గ్రామ పార్టీ అధ్యక్షులు అట్లూరు శ్రీనివాసరావు, ముత్యాల సువర్ణరాజు, సెక్రెటరీ రాజేశ్వరావు, గొట్టాపు వాసు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టుకి భారీ విరాళం



**మురమళ్ల,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టుకి భక్తుడు భారీ విరాళం అందించారు. విజయవాడ చెందిన శ్రీ కూనపరెడ్డి శ్రీనివాసరావు దీప్తి దంపతులు రూ. 1,00116(ఒక లక్ష నూట పదహార్లు) శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టుకి ఆలయ పర్యవేక్షణ అధికారికి శ్రీనివాసరాజుకు విరాళం అందించారు. ఈసందర్భంగా దాతలకు స్వామి చిత్రపటం,శేష వస్త్రం,ప్రసాదం అందించి సత్కరించారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో దాతలు ప్రత్యేక దర్శనం అందించారు.ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టు ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారిక వెబ్సైట్ www.sriveereswaraswamytemple.com aptemple.ap.gov.in ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు. నిత్య, మాస, వార్షిక, అన్నదాన విరాళాలు కొరకుaptemples.ap.gov.in , www.sriveereswaraswamytemple.com శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం మురమళ్ల 533219 ఐ.పోలవరం మండలం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ 08856 278136 ,9490111136 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సీతారాముల కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు..



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** జగదేక వీరుడు జానకిరాముడు, అతిలోక సుందరి సీతమ్మ కు ఈరోజు ఆదివారం 6 వ తేదీనా జరిగే కామనీయమైన పెళ్లి వేడుకకోసం మండలం లోని పలు రామాలాయాలు అందంగా ముస్తాబు చేస్తున్నారు, పెనుగంచిప్రోలు గ్రామం లో పడమర బజారు జమ్మిశెట్టు వద్ద కోదండరామాలయం, తూర్పు బజారు దళిత వాడ ( మాలపల్లి) సీతారాముల ఆలయం లో భక్తులు సీతారాముల కళ్యాణ ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు, ఆలయాన్ని పూలదండలతో ఆలయం వద్ద చలువ పంది ళ్లుఏర్పాటు చేశారు. మహిళలు పసుపు దంచిస్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించేటట్లు అన్ని ఏర్పాట్లుచేస్తున్నట్లు ఆయా గ్రామ పెద్దలు తెలిపారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

● మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు



**రాజాం,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ అని మానవత స్వచ్ఛంద సంస్థ స్థానిక ఛైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ కొనియాడారు. డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా స్థానికంగా బొబ్బిలి రోడ్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ అణగారిన, అట్టడుగు వర్గాల కొరకు పోరాటం చేసిన మహా వ్యక్తి అని ప్రసంశించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయలని, ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలని తరుణమిది అని తెలిపారు. 28 ఏళ్ల వయసులో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైందని అన్నారు. జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వంలో కార్మిక, కమ్యూనికేషన్లు, రక్షణ మంత్రిత్వ శాఖలతో సహా ముఖ్యమైన పదవులను చేపట్టి, దేశంలో పలు మార్పులకు తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఆయన నాయకత్వంలో దేశ విధానాలు, పాలనను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా రెండుసార్లు చేపట్టి తన హరిత విప్లవానికి నాంధి పలికారని కితాబిచ్చారు. ఆయన వ్యవసాయ రంగంలో తెచ్చిన సంస్కరణలు నేటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా 1974 ఏర్పడిన ఆహార సంక్షోభం సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారని తెలిపారు. దళిత హక్కుల కోసమే కాదు, మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొని, అందరినీ చైతన్యపరిచేవారని చెప్పారు. చరిత్ర గురించి తెలిసిన వాళ్ళే చరిత్ర సృష్టిస్తారని, స్వాతంత్ర సమరయోధులను, పోరాట యోధులను మనం ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మనందరం అటువంటి మహానుభావుల వారి ఆశయాల దిశగా అడుగులు వేయాలని, వారి అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. మానవత సంస్థ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వరయాదవ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం రాజ్యాంగంలో ప్రాథమిక భాగంగా ఉండేలా జగ్జీవన్ రామ్ కృషి చేశారని కొనియాడారు. అంటరానివారికి సమానత్వం, హక్కుల కోసం నినదిస్తూ 1935లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. 50 ఏళ్ల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారని అన్నారు.బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలను గుర్తుచేసుకుంటూ, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ సమానత్వం, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన వ్యక్తిగా కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన ప్రసంశించారు.ఈ కార్యక్రమంలో పెంకి చైతన్యకుమార్, వేణుగోపాలరావు, గట్టి పాపారావు, ఆర్ వి జె నాయుడు బి జానకి రావ్, బింగి రంగనాథం తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ జాతి వైతాళికుడు....

● డెమొక్రటిక్ పి.అర్. టి.యు,అధ్యక్షుడు డాక్టర్ బి శ్రీనివాస్



**విజయవాడ,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** స్వతంత్ర భారత దేశ పునర్నిర్మాణం లో బాబు జగజీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని తొలి కార్మిక శాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మాత్యులుగా రక్షణ శాఖ మంత్రి గా ఈ దేశానికి ఎనలేని సేవలు అందించాలని నీలిమా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చావలి అబ్రహం లింకన్ అన్నారు. డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు విజయవాడ గిరి పురం లో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన మజ్జిగ క్యాంపు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చావల అబ్రహం లింకన్ ఛైర్మన్ నీలిమాదేవి చారిటబుల్ ట్రస్ట్ వారు మాట్లాడుతూ డి.పి.ఆర్.టి యు,వారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ జగజీవన్ రామ్ జాతి వైతాళికుడు అని తన సొంత శక్తి సామర్థ్యాలతో. ఉప ప్రధాని వరకు ఎదిగిన గొప్ప ప్రజా నాయకుడిని వారిని నేటి యువతను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆదూరి వెంకటరత్నం రాష్ట్ర ఎంఈఓల సంఘం అధ్యక్షులు. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం. డీ.పీ.ఆర్.టి.యు, ఆధ్వర్యంలో అద్భుతమైన సేవా కార్యక్రమాలను నిర్వహించడం అనితర సాధ్యమన్నారు. వేసవి తాపంలో వందలాదిమంది ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ నాయకులు డాక్టర్ నాగరాజు, కుమార్ రాజా, అక్బర్ బాషా, శ్రీనివాసరెడ్డి నాయక్ ఖదీర్ ఈ వెంకట్ రెడ్డి. శిరీష ఆర్ డి రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వంద లాది మంది ప్రజలకు మధ్యాహ్నం వరకు మజ్జిగ పంపిణీ కొనసాగింది.

## టీ జె పి ఎస్ కళాశాలలో జాబ్ డ్రైవ్





**గుంటూరు,ఏప్రిల్ 5 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు కేరిర్ గైడన్స్ & ప్లేస్ మెంట్ విభాగం వారి ఆధ్వర్యంలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టెక్ మహింద్ర వారితో డిగ్రీ మరియు పి.జి పూర్తి చేసిన & ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల కు జాబ్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వి.హెచ్. కామేశ్వర శాస్త్రి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించిన రోజు వాళ్ళు చదువుకున్న చదువుకు విలువ ఉంటుందని,చదువుకునే వయసులోనే విద్యతో పాటు అభివ్యక్తి నైపుణ్యాలు మరియు సామాజిక పరమైన అంశాల గురించి అవగాహనా కలిగివుండాలని, ఉద్యోగాలు వచ్చిన తర్వాత అంకిత భావంతో, నిజాయితీ గా ఉద్యోగ విధులను నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధి లో పాలు పంచుకోవాలని చెప్పారు.ఈ జాబ్ డ్రైవ్ లో 368 విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా రిటర్న్ టెస్ట్, తర్వాత గ్రూపు డిస్కర్షన్, మౌఖిక పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్లేస్మెంట్ అధికారి సి హెచ్ చంద్ర శేఖర్ రావు, కమిటి సభ్యులు జి సురేష్ కుమార్, బి శ్రీనివాసరావు, యమ్ మార్కండేయులు, ఆర్ స్వామి, పి జి కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి డాక్టర్ డి వి చంద్ర శేఖర్, పి జి కళాశాల కామర్స్ విభాగాదిపతి డాక్టర్ యస్ శ్రీనివాసరావు,డాక్టర్ యు రవి కుమార్, డాక్టర్ జె వి సుధీర్ కుమార్, బి శివకొండయ్య, హెబ్సిబా, కె సునీత శాంత కుమారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188